జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 18 ఏప్రిల్ 2026 పేజీలు : 8

## విజిలెన్స్ అధికారుల ఆకస్మిక సోదాలు




## ప్రభుత్వంలో కదలిక చిగురిస్తున్న
# ఆర్టీజన్‌ల ఆశలు

ఉప ముఖ్యమంత్రి బట్టి హామీ

సమ్మె విరమించిన ఆర్టీజన్‌లు








## రెండున్నర ఏళ్లలో
# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ పూర్తి చేస్తాం



ఆ దిశగా అడుగులు

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి ఫీల్డ్ విజిట్ జరిపిన కేంద్ర బృందం

ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 17, (ప్రజా జ్యోతి)

వచ్చే రెండేళ్లలో ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వచ్చే విధంగా ప్రయత్నాలు ముమ్మురంగా సాగుతున్నా యని అందుకు తన వంతు స హాయశక్తులకు కృషి చేస్తామ ని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్ స్పష్టం చేశారు. ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి-

మిగతా3లో



## మంచిర్యాలలో హిమోఫిలియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ



పెద్ద ఎత్తున పాల్గొన్న వైద్య సిబ్బంది

# మంచిర్యాలలో హిమోఫిలియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

## పెద్ద ఎత్తున పాల్గొన్న వైద్య సిబ్బంది



**మంచిర్యాల, 17, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ ప్రసాద్, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిమోఫిలియా, సికిల్ సెల్ వంటి రక్త సంబంధిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లాలో ఈ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, చికిత్సా విధానాలపై అధికారులు వివరించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు నిర్వహిస్తున్న పరీక్షలు, వ్యాధులను ముందుగానే గుర్తించడం, అవసరమైన మందులు అందించడం వంటి సేవలను తెలియజేశారు. ర్యాలీలో రెడ్ క్రాస్ సొసైటీకి చెందిన భాస్కర్ రెడ్డి, చందూరి మహేందర్, సిహెచ్ఓలు నామ్ దేవ్, కాకి రాళ్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, స్నేహ ఎన్జీవో సభ్యులు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నర్సింగ్ అధికారులు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. సికిల్ సెల్ జిల్లా అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యులు కూడా పాల్గొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. అధికారులు ఈ సందర్భంగా ప్రజలకు రక్త సంబంధిత వ్యాధులపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే సురక్షితంగా ఇంటికి చేరుకోవచ్చు.ఎస్.ఐ ఉదయ్ కిరణ్



**జన్నారం,ఏప్రిల్17(ప్రజాజ్యోతి)** డ్రైవర్లు, ప్రయాణికులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే సురక్షితంగా ఇంటికి చేరుకోవచ్చని ఎస్.ఐ ఉదయ్ కిరణ్ అన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున మండల కేంద్రంలోని జ్యోతి గార్డెన్లో వాహన యజమానులకు, డ్రైవర్లకు రోడ్డు భద్రత, గోల్డెన్ అవర్ మరియు ట్రాఫిక్ నియమ నిబంధనలపై ఎస్.ఐ ఉదయ్ కిరణ్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు ప్రయాణికులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపకూడదని అన్నారు.మనం మనతో పాటు ప్రయాణించే ప్రయాణికులు సురక్షితంగా ఇంటికి చేరుకోవాలంటే తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.వాహనదారులు సరైన వాహన పత్రాలు,ఇన్సూరెన్స్ దగ్గర ఉంచుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ ఉమాశ్రీ గోల్డెన్ అవర్ పై వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడ్డవారికి మొదటి గంటలో సరైన వైద్య సహాయం అందితే ప్రాణాలు కాపాడే అవకాశం గణనీయంగా పెరుగుతుందని అన్నారు. గుండె ఆగిపోయినప్పుడు లేదా శ్వాస అయినప్పుడు వెంటనే సిపిఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని సూచించారు.ఎస్.ఐ ఉదయ్ కిరణ్ డ్రైవర్లు, యజమానులతో ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ, పొనకల్ ఉప సర్పంచ్ అప్పాల జలపతి,మాజీ సర్పంచ్ జక్కు భూమేష్,వాహన యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# హీమోఫిలియా దినోత్సవ అవగాహన ర్యాలీ



**మంచిర్యాలరూరల్ ఏప్రిల్17(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లాలో ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి అవగాహన ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్. అనిత ప్రారంభించారు.ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.సుధాకర్ నాయక్, డా.ప్రసాద్, ఆర్ఎంఓ డా.శ్రీధర్, డెమో బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా హిమోఫిలియా మరియు సికిల్ సెల్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు,జిల్లాలో బాధితులకు అందుతున్న వైద్య సేవలను వివరించారు. గర్భిణీలకు పరీక్షలు, వ్యాధిగ్రస్తుల గుర్తింపు,మందుల పంపిణీతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీసభ్యులు, సిహెచ్ఓలు,ఎన్జీవో ప్రతినిధులు,నర్సింగ్ సిబ్బంది,ఆశా కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజిలెన్స్ అధికారుల ఆకస్మిక సోదాలు




**మంచిర్యాలరూరల్ ఏప్రిల్17(ప్రజాజ్యోతి)** మంచిర్యాల పట్టణం లోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు అకస్మికంగా సోదాలు నిర్వహించారు.ఈతనిఖీలు ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగినట్లు అధికారులు తెలిపారు. కార్యాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియలపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు,రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, సంబంధిత రిజిస్టర్లు మరియు ఇతర అధికారిక రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.సోదాలు ప్రారంభమైన వెంటనే కార్యాలయ పరిసరాల్లో ఉన్న ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్లలో ఆందోళన నెలకొంది.విజిలెన్స్ తనిఖీల సమాచారం తెలియగానే పలువురు డాక్యుమెంట్ రైటర్లు తమ కార్యాలయాలను హుటాహుటిన మూసివేసి తాళాలు వేసుకొని అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం.ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అధికారులు అనుమానాస్పద లావాదేవీలు,నియమావళి ఉల్లంఘనలు ఉన్నాయా అనే దిశగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కార్యాలయ పనితీరులో పారదర్శకత తీసుకురావడం మరియు అవినీతిని అరికట్టడం లక్ష్యంగా ఈ సోదాలు చేపట్టినట్లు విజిలెన్స్ అధికారులు పేర్కొన్నారు.ప్రజలకు పారదర్శక సేవలు అందించే దుకు కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.ఈ సోదాలలో భాగంగా నలుగురు సీఐలు,ఇద్దరు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఎన్ఐపీఈలో క్రీడా కోర్సులకు ప్రవేశాలు యువత వినియోగించుకోవాలి

**మంచిర్యాల జిల్లా స్పోర్ట్స్, యువజన సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి**



**మంచిర్యాల, 17, ఏప్రిల్, (ప్రజా జ్యోతి):** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి త్వ శాఖ ఆధ్వర్యంలో గ్వాలియర్లోని లక్ష్మీబాయి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఎల్ఎన్ఐపీఈ) ద్వారా 2026--27 విద్యా సంవత్సరానికి వివిధ క్రీడా కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా స్పోర్ట్స్, యువజన సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి తెలిపారు. డిప్లొమా ఇన్ స్పోర్ట్స్ కోచింగ్ (డీఎస్సీ), పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఫిట్నెస్ మేనేజ్మెంట్ (పీజీడీఎఫ్ఎమ్), పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ స్పోర్ట్స్ కండిషనింగ్ (పీజీడీఎస్సీ), బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (బీ.పీ.ఎడ్) వంటి కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కోర్సులకు సంబంధించిన అర్హతలు, వయోపరి మితి, ప్రవేశ పరీక్ష విధానం, దరఖాస్తు ప్రక్రియ తదితర పూర్తి వివరాలను అధికారిక వెబ్సైట్లో పొందవచ్చని తెలిపారు. క్రీడలపై ఆసక్తి గల యువజనులు, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మరిన్ని వివరాల కోసం జిల్లా యువజన సేవల కార్యాలయం, ఫోన్ నంబర్: 0751-4000887, మంచిర్యాలను సంప్రదించవచ్చని సూచించారు

# నేతకానీలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

చైర్మన్ సాయిని ప్రసాద్ నేత

**జన్నారం,ఏప్రిల్17( ప్రజాజ్యోతి)** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కులాల వారిగా జనగణన చేసి విడుదల చేసిన జనాభా లెక్కలలో ఉత్తర తెలంగాణ ప్రాంతంలో ఎస్సీ కులాలలో అత్యధిక జనాభాను కలిగి ఉన్న నేతకాని సమాజాన్ని విస్మరించి జనాభా లెక్కలలో మా నేతకాని సమాజాన్ని కనీస గుర్తింపును కూడా కల్పించకుండా విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్.సి.టి చైర్మెన్, నేతకాలి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత అన్నారు.శుక్రవారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇది కేవలం రాష్ట్ర ప్రభుత్వం నేతకానిలను అణిచివేసే కుట్టలో భాగమేనని, మమ్ములను విస్మరించిన ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో బొందపెట్టి చూపిస్తామని హెచ్చరించారు. సోదర కులాలకు తొత్తులుగా మారిన ప్రభుత్వం మా నేతకాని సమాజాన్ని విస్మరించడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 12 లక్షల జనాభా కలిగి ఉన్నటువంటి నేతకాని సమాజం రాష్ట్రవ్యాప్తంగా 40 నియోజకవర్గాలలో ప్రభావిత సమాజంగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. దశలవారీగా




ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే విధంగా సన్నద్ధం అవుదామని నేతకాని సమాజానికి పిలుపునిచ్చారు. సమాజమంతా ఏకతాటి మీదికి వచ్చి ఉద్యమంలో భాగస్వాములు కావాలని యావత్ నేతకాని సమాజానికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నేతకాని కుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోర్లకుంట ప్రభుదాస్, నేతకాని కుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడిగంగాధర్, మండల అధ్యక్షులు రత్నం లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకటి నేతకాని విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి అల్లూరి వినోద్, పట్టణ కమిటీ అధ్యక్షులు దుర్గం వసంత్, నందనకారి మహేష్, దుర్గం లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్‌లో శానిటేషన్ నిర్వహణ గందరగోళం!

**మంచిర్యాలరూరల్ ఏప్రిల్17(ప్రజాజ్యోతి)** మంచిర్యాల కార్పొరేషన్లో పరిశుభ్రత,ప్రజారోగ్య నిర్వహణలో తీవ్ర లోపాలు వెలుగుచూస్తున్నాయి. శానిటేషన్ వ్యవస్థలో సమన్వయం లోపించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ముఖ్యంగా శానిటరీ ఇన్స్పెక్టర్‌పై అధిక బాధ్యతలు మోపడం,హెల్త్ అసిస్టెంట్లకు సరైన విధుల కేటాయింపు లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చినట్లు తెలుస్తోంది.

**-- చెత్త నిర్వహణలో లోపాలు**

పట్టణంలో చెత్త సేకరణ,రవాణా,డంపింగ్ వ్యవస్థలు సక్రమంగా పనిచేయడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అనేక కాలనీల్లో చెత్త పేరుకుపోవడం,డ్రైనేజీ వ్యవస్థలు సరిగా లేకపోవడం వల్ల దుర్వాసన,అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని చెబుతున్నారు.

**-- దోమల బెడద -- చర్యలు శూన్యం**

దోమల నియంత్రణ కోసం చేపట్టాల్సిన ఫాగింగ్, లార్వా నివారణ చర్యలు కేవలం పేరుకే పరిమితమయ్యాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఫలితంగా వైరల్ జ్వరాలు, డెంగ్యూ వంటి వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది.

**-- తనిఖీల్లో అలసత్వం**

హోటళ్లు,రెస్టారెంట్లు, మార్కెట్లలో పరిశుభ్రత తనిఖీలు క్రమంగా జరగడం లేదని సమాచారం.ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోయినా అధికారుల నుంచి కఠిన చర్యలు తీసుకోవడం లేదనే వాదన ప్రజల్లో బలంగా వినిపిస్తుంది.

**--విధుల కేటాయింపులో అస్పష్టత**




కార్పొరేషన్‌లో హెల్త్ అసిస్టెంట్లకు విధుల కేటాయింపులో స్పష్టత లేకపోవడం వల్ల శానిటరీ ఇన్స్పెక్టర్‌పైనే మొత్తం బాధ్యతలు పడుతున్నాయని తెలుస్తోంది.దీనివల్ల పనులు సక్రమంగా జరగడం లేదని తెలిసింది.

**-- మేకల మార్కెట్‌లో నిబంధనల ఉల్లంఘన**

ప్రజారోగ్యానికి కీలకమైన మాంసం విక్రయాల్లో కూడా నియంత్రణలు పాటించడం లేదని ఆరోపణలు ఉన్నాయి.మేకల వధ సమయంలో శానిటరీ ఇన్స్పెక్టర్,హెల్త్ అసిస్టెంట్, వెటర్నరీ వైద్యుడు సమక్షంలో ప్రక్రియ జరగాల్సి ఉన్నప్పటికీ ఈ నిబంధనలు విస్మరించబడుతున్నాయని స్థానికులు తెలుపుతున్నారు .ఇది ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.శానిటేషన్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించాలని,హెల్త్ అసిస్టెంట్లకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించాలని,వ్యాపార సంస్థలలో తనిఖీల నిర్వహణ చేపట్టాలని, మాంసం విక్రయాల్లో కఠిన నిబంధనలు అమలు చేయాలనీ ప్రజలు కార్పొరేషన్ పాలకవర్గాన్ని అధికారులను ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## హామీల అమలు ఎప్పుడు?

**దండేపల్లి,ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ దండేపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ పిలుపు మేరకు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంటనే రెండో పీఆర్సీ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు, బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్



వర్తింపజేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజేశ్వర్, మనోహర్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ హరిత



**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఏప్రిల్:17 ప్రజా జ్యోతి** జిల్లాలోని వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ హరిత అన్నారు కొమరం భీమ్ జిల్లాలో ని ఆసిఫాబాద్ మండల అడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సిబ్బంది హాజరు రిజిస్టరును పరిశీలించి ఆరోగ్య కార్యకర్తలు, గ్రామాలను సందర్శించి వడ గాలుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరించారు. మందుల నిల్వల గదిని పరిశీలించారు. సరిపడా మందుల నిల్వలు ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, అంగన్వాడి కార్యకర్తల వద్ద వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సూపర్ వైజర్లు ఆరోగ్య కార్యకర్తల, ఆశాల, పని తీరుపై పర్యవేక్షించాలన్నారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన వారితో కలెక్టర్ ముచ్చటించారు. వడ దెబ్బ తగిలిన వారికి తక్షణ చికిత్సలు అందించేందుకు ఆసుపత్రిలో అవసరమైన మౌలిక వసతులు,మందులు సిద్ధం చేసుకోవాలన్నారు. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారితో స్నేహ బావంతో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమములో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ గౌరవంపై రాజీ లేదు

స్పీకర్‌ను కలిసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎంపీలు



**మంచిర్యాల, 17, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్రాన్ని అవమానించేలా చేసిన వ్యాఖ్యలపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్రంగా స్పందించారు. ఈ అంశంపై శుక్రవారం తెలంగాణకు చెందిన ఎనిమిది మంది ఎంపీలు కలిసి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి వినతిపత్రం సమర్పించారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, అవి పార్లమెంట్ రికార్డుల నుంచి వెంటనే తొలగించాలని (ఎక్స్‌పంజ్ చేయాలని) స్పీకర్‌ను కోరినట్లు వంశీకృష్ణ తెలిపారు.స్పీకర్ ఈ విషయాన్ని గంభీరంగా పరిగణించి, ఆ వ్యాఖ్యలు తగవని అంగీకరించి, వాటిని రికార్డుల నుండి తొలగిస్తామని హామీ ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అనేక బలిదానాలు, పోరాటాల ఫలితమని, అలాంటి రాష్ట్ర గౌరవాన్ని దెబ్బతీయే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని వంశీకృష్ణ స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడటం తమ బాధ్యత అని, రాష్ట్ర హక్కుల కోసం ఢిల్లీ వేదికగా ఎల్లప్పు డూ పోరాడుతామని ఆయన పునరుద్ఘాటించారు. చివరగా జై హింద్.. జై తెలంగాణ అన్నారు.

# గోసంరక్షణ అందరి బాధ్యత

## -వైభవంగా హనుమాన్ చాలీసా పారాయణం, ర్యాలీ

## - మాదాపూర్ గోశాలను సందర్శించిన పీఠాధిపతి బ్రహ్మానంద స్వామి

**దండేపల్లి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** భారతీయ సంస్కృతిలో గోవుకు విశిష్ట స్థానం ఉందని, గోవులను సంరక్షించుకోవడం మనందరి కనీస బాధ్యతని పీఠాధిపతి శ్రీ శ్రీ బ్రహ్మానంద స్వామిజీ ఉద్ఘాటించారు. శుక్రవారం అమావాస్యను పురస్కరించుకొని దండేపల్లి మండలం మాదాపూర్‌లోని శ్రీకృష్ణ గోశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు గుండం భూమయ్య-జయలక్ష్మి దంపతులు స్వామిజీకి మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు.

**భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం**

గోశాల ప్రాంగణంలో హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో 11 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అనంతరం గోశాల నుంచి మెదరిపేట బస్టాండ్ మీదుగా మాదాపూర్ వరకు భక్తులతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. దారిపొడవునా భక్తులు హనుమాన్ నామస్మరణతో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపారు.

**గోపూజతో అష్టైశ్వర్యాలు**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్వామిజీ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గోవును పూజించడం వల్ల ఆరోగ్యం, ఐశ్వర్యంతో పాటు వంశాభివృద్ధి, జ్ఞానం సిద్ధిస్తాయి. ప్రతి కుటుంబం ఒక ఆవును



పెంచుకోవాలని, గోవు పాలు పోషకాల గని అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆవును జాతీయ ప్రాణి గా గుర్తించేలా బిల్లు ప్రవేశపెట్టాల ని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి మండలానికి సుమారు 10 ఎకరాల కేటాయించి ప్రభుత్వ గోసంరక్షణ శాలలను నిర్మించాలని కోరారు.? ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ దేశీయ గోవంశ సంవర్ధన జాతీయ సహ ప్రముఖ్ కేశవరాజు, రాష్ట్ర గోశాల సంపర్క ప్రముఖ్ ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి, జిల్లా కార్యదర్శి రమేష్, వివిధ గోశాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రాణ భద్రత డీసీపీ భాస్కర్ హెచ్చరిక.






మందమర్రి టోల్ ప్లాజా వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం - గోల్డెన్ అవర్, సీపీఆర్ ప్రాముఖ్యత వివరింపు.

**మందమర్రి, ఏప్రిల్ 17( ప్రజాజ్యోతి ):** రోడ్డు ప్రమాదాల నివారణలో ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అత్యంత కీలకమని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ స్పష్టం చేశారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా శుక్రవారం మందమర్రి టోల్ ప్లాజా వద్ద నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి "గోల్డెన్ అవర్" అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంటలో సరైన వైద్య సహాయం అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. డ్రైవర్లు, ప్రయాణికులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందిగా, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్య నిపుణులు సీపీఆర్, విధానాన్ని ప్రాక్టికల్‌గా ప్రదర్శించి, డ్రైవర్లు మరియు ప్రజలకు శిక్షణ అందించారు. గుండె ఆగిపోయినప్పుడు లేదా శ్వాస నిలిచిపోయినప్పుడు వెంటనే సీపీఆర్ చేయడం ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడే అవకాశాలు పెరుగుతాయని వివరించారు. అదనంగా, ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన అత్యవసర చర్యలపై కూడా అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు వినూత్నంగా యమధర్మరాజు, చిత్రగుప్తుని వేషధారణలో ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కలిగే ప్రమాదాలు, ప్రాణ నష్టం గురించి స్పష్టంగా తెలియజేశారు. ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ చేతుల మీదుగా రోడ్డు పక్కన ఉన్న దుకాణదారులు, డ్రైవర్లకు ఫస్ట్ ఎయిడ్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్స రమేష్, ఎస్ఐలు నరేష్, ఆంజనేయులు, గంగారాం, శ్రీధర్ తో పాటు డాక్టర్లు సిద్ధార్థ్, శైలేష్ పాల్గొన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి, అప్రమత్తంగా ఉండటం ద్వారానే ప్రాణ నష్టం తగ్గించవచ్చని అధికారులు పిలుపునిచ్చారు.

## చిన్నారుల భాషాభివృద్ధికి కథలు అవసరం



**దండేపల్లి, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి):** చిన్నారుల్లో భాషాభివృద్ధి మెరుగుపడాలంటే వారికి కథలు చెప్పడం ఎంతో అవసరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. శుక్రవారం నెల్కి వెంకటాపూర్‌లో ఎనిమిదవ 'పోషణ్ పక్వాడా' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా చిన్నారులకు బరువు పరీక్షలు నిర్వహించి, తక్కువ బరువున్న వారిని ప్రత్యేక డ్రైవ్‌లో నమోదు చేశారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కోఆర్డినేటర్ లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ సుజాత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## భక్తులకు సౌకర్యంగా పుష్కర ఘాట్లు ఏర్పాటు చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య



**మంచిర్యాల, 17 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** గోదావరి పుష్కరాలు--2027ను పురస్కరించుకుని భక్తులకు సౌకర్యవంతంగా పుష్కర ఘాట్లు ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య తెలిపారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలోని పుష్కర్ ఘాట్‌ను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మల్లికార్జున్, ఎంపీడీవో మోహన్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్‌పర్సన్ నాయకపు వినయ్ కుమార్, కౌన్సిలర్లతో కలిసి జరుగు తున్న పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పుష్కర్ ఘాట్‌కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ సౌకర్యాలను విస్తరించాలని సూచించారు. వాహనాల రాకపోకలు సులభంగా సాగేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, ఘాట్ పరిసర ప్రాంతాల్లో శుభ్రత, తాగునీరు, లైటింగ్, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు దేవాలయ ప్రాంతాల్లో శుభ్రత, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం అక్కేపల్లి గ్రామంలో కొనసాగు తున్న ఉపాధి హామీ పథకం పనులను ఆయన పరిశీలించారు. నర్సరీ, ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం, ఇందిరమ్మ ఇండ్లు, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, గోశాలలను సందర్శించి సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. గ్రామాభివృద్ధి పనులు నాణ్యతతో, సమయానికి పూర్తయ్యేలా పర్యవేక్షించా లని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మౌలిక సదు పాయాలు మెరుగుపరచాలని సూచించారు. అలాగే అంగన్ వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో పిల్లలకు సరైన వసతులు కల్పించడంతో పాటు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## దరఖాస్తులు పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 17, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూమి అభివృద్ధి కార్యక్రమాల భాగంగా వెంచర్ల ఏర్పాటు కోసం అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శుక్ర వారం హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామం, మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాంతాల్లో వెంచర్ ఏర్పాటుకు సంబంధించిన దరఖాస్తులపై భూములను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భం గా హాజీపూర్ మండల తహసిల్దార్ పుష్పలత, పట్టణ ప్రణాళిక అధికారి సంపత్‌తో కలిసి భూవివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగర అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా వెంచర్ల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను పూర్తిగా పరిశీలించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. భూముల రికార్డులను సరిచూసి, ఎటువంటి లోపాలు లేకుండా నిబంధనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మీసేవ ఆపరేటర్లకు కఠిన సూచనలు

**-- తహసిల్దార్ వనజా రెడ్డి**



**జైపూర్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలో ఉన్న వివిధ మీసేవ కేంద్రాల ఆపరేటర్లతో శుక్రవారం రోజున తహసిల్దార్ వనజా రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని ఆపరేటర్లకు సూచించారు. మీసేవ కేంద్రాల్లో ధరల పట్టికను ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు,డాక్యుమెంట్లు అప్లోడ్ చేసే సమయంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఫారమ్‌లు నింపేటప్పుడు వినియోగదారులకు సరైన మార్గదర్శకాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని మీసేవ కేంద్రాలకు వచ్చే వినియోగదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు,ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని, అధికంగా వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, జీపీఓఎస్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్‌లో 19న ప్రగతి స్టేడియంలో మహా ఆత్మీయ సమ్మేళనం

### సింగరేణిలో తొలిసారిగా క్రీడాకారులు--కళాకారుల భారీ సమ్మేళనం వాల్ పోస్టర్ బ్రోచర్ విడుదల

**మంచిర్యాల, 17,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం సీఈఆర్ క్లబ్ లో ఈ నెల 19న ఆదివారం ఉద్యోగ క్రీడాకారులు, కళా కారులు, అధికారుల మహా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించ నున్నట్లు సమ్మేళన కోఆర్డినేటర్ గూడూరి యాదిరెడ్డి, సీనియర్ క్రీడాకారుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, కో-కోఆర్డినేటర్ ఇసంపెల్లి రాంచందర్ తెలిపారు. శుక్రవారం శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో సమ్మేళన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ సమ్మేళ నానికి శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్ అధ్యక్షత వహిస్తారని తెలిపారు. సింగరేణి సీఎండీ బుద్ధప్రకాశ్ జ్యోతి, డైరెక్టర్లు ఎల్‌పీ సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, ఎం. తిరుమలరావు, డీసీపీ ఎగ్గడి భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని చెప్పారు. సింగరేణి చరిత్రలో తొలి సారిగా కార్మిక క్రీడాకారులు, కళాకారులు, అధికారులను ఒకే వేదికపైకి తీసుకువస్తూ ఈ మహా సమ్మేళనం నిర్వహించడం విశేషమని తెలిపారు. 1992లో స్థాపించబడిన శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం అనేక క్రీడాకారులను తీర్చిదిద్దిందని, జిల్లా, రాష్ట్ర, జాతీయ, కోల్ ఇండియా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన కార్మికులు ఎంతోమందిని తయారు చేసిందన్నారు. సింగరేణి యాజమాన్యం ప్రోత్సాహంతో వేలాది మంది కార్మికుల పిల్లలు




క్రీడల్లో రాణించి ఉద్యోగాలు సాధించారని గుర్తుచేశారు. ఈ సమ్మేళనం సందర్భంగా ఆదివారం సాయంత్రం 5 గంటలకు శ్రీరాంపూర్ కాలనీ బ్యాంకు గ్రౌండ్ నుంచి క్రీడాకారుల భారీ ర్యాలీ ప్రగతి స్టేడియంకు చేరుకోనుంది. అనంతరం సమ్మేళనం ప్రారంభమై క్రీడాకారుల సన్మానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి క్రీడాకారులు, అధికారులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు గోవర్ధన్ రెడ్డి, శ్యాంసుందర్, రాళ్లబండి రాజన్న, ఎద్దు సదయ్య, గద్దెల భానయ్య, భానుప్రకాష్, బాబురావు, శేషగిరిరావు, సత్య నారాయణ, కృష్ణారెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల, ఉపాధ్యాయుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



**బెజ్జూర్ ఎప్రిల్ 17(ప్రజా జ్యోతి):** టిజిఈజేఏసి (తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యచరణ కమిటీ) నిర్ణయానుసారం తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన డిమాండ్ల పరిష్కారానికై ఈ రోజు బెజ్జూర్ మండల కేంద్రంలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డి టి భీమ్లా నాయక్ గారికి మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అబ్దుల్ కొమురం భీం జిల్లా కో చైర్మన్ గారు మాట్లాడుతూ పిఆర్సి కమిషన్ రిపోర్ట్ తెప్పించి జూన్ 2 లోపు అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య కార్డుల మంజూరు చేయాలని కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని, 01/09/2004 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ స్కీం ను అమలు చేయాలని, మిగిలిన దీర్ఘకాలికంగా ఉన్న (64) అంశాలలో పెండింగ్ లో ఉన్న వాటిని సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎజుజీూజ నాయకులు మినహాజ్ అలీ, పునేష్, డోంగ్రే సంతోష్,శ్యాం, కవిత, జ్యోతి, రమేష్ బాబు, అనసూయా ,తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన విద్యుత్ శాఖ ఆర్టిజన్ల జేఏసీ నాయకులు



**మంచిర్యాల, 17 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**ప్రజా భవన్‌లో విద్యుత్ శాఖ ఆర్టిజన్ల జేఏసీ నాయకులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ను కలిసి తమ సమస్యలను వివరించారు. సమస్యల పరిష్కారానికి చర్చల ద్వారానే ముందుకు వెళ్లాలని, ట్రాన్స్కో సిఎండితో వెంటనే సమావేశమై అంశాలపై చర్చించాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్టిజన్ల జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ట్రాన్స్కో సిఎండితో చర్చలు జరగనున్న నేపథ్యంలో వెంటనే సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి, ఉన్నతాధికారులతో చర్చలకు అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, ఉద్యోగులు ప్రజలను మెప్పించే విధంగా పనిచేయాలని సూచించారు. వేసవిలో విద్యుత్ డిమాండ్ అత్యధికంగా ఉన్న ఈ సమయంలో అకస్మాత్తుగా సమ్మెకు వెళ్లడం సరికాదని పేర్కొన్నారు సమస్యలన్నీ చర్చల ద్వారానే పరిష్కారం అవుతాయని, ప్రజా ప్రభుత్వం మానవీయ కోణంలో ఉద్యోగుల సమస్యలను పరిశీలిస్తుందని తెలిపారు. విద్యుత్ శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు ఎప్పుడు వచ్చినా ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా ఉంటుందని, ఆర్థిక భారం లేకుండా పరిష్కరించగలిగే అంశాలపై ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్‌తో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఆర్టిజన్ల జేఏసీ నాయకులు పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో కూడా సమ్మె విరాటంకంగా కొనసాగుతుండగా బిజెపి బీఆర్ఎస్, సీపీఐ, బి ఎస్పి, ఇతర సంఘాల నాయకులు తదితర పార్టీల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల, 17, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ప్రశంసించారు. మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన బీజేపీ మంచిర్యాల అసెంబ్లీ స్థాయి బూత్ కార్యకర్తల సమావేశంలో ఆయనతో పాటు జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, చట్ట సభల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం కీలక ముందడుగు అని తెలిపారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే మహిళలు తమ హక్కుల కోసం చట్ట సభల్లో గళం విప్పే అవకాశం లభిస్తుందన్నారు. మహిళలకు పురుషులతో సమాన అవకాశాలు కల్పించా లనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. అయితే ప్రతిపక్షాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాయని విమర్శించారు. దేశంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల డిలిమిటేషన్ అవసరమని, కానీ కాంగ్రెస్ సహా ఇతర పార్టీలు ఉత్తర--దక్షిణ విభజన పేరుతో ప్రజల్లో అపోహలు



సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తలు ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టి, మహిళా రిజర్వేషన్ బిల్లు మరియు డిలిమిటేషన్ అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపు నిచ్చారు. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందిన వెంటనే అన్ని మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, దుర్గం అశోక్, గాజుల ముఖేష్ గౌడ్, తోట మల్లికార్జున్, ఎనగందుల కృష్ణమూర్తి, కమలాకర్ రావు, కస్తూరి నాగరాజు, బోట్ల అనిత, అమిరిశెట్టి రాజ్‌కుమార్, రంగ శ్రీశైలం, కుర్రె చక్రి, సత్రం రమేష్, స్వామి రెడ్డి, హరి గోపాల్, హేమంత్ రెడ్డి, వైద్య శ్రీధర్, జయరామ రావు తదితరులు పాల్గొన్నారు.

# మొరాయిస్తున్న ‘జీవన్ ప్రమాణ్ యాప్’ ఇబ్బందులు ఎదుర్కొంటున్న బొగ్గు విశ్రాంత ఉద్యోగులైన పెన్షనర్లు

**మంచిర్యాల, 17, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** బొగ్గు పరిశ్రమలో పనిచేసి విశ్రాంతి తీసుకున్న పెన్షనర్లు, ప్రతి సంవత్సరం తమ లైఫ్ సర్టిఫికెట్‌ను సులభంగా సమర్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సిఎంపిఎఫ్ఓ) సహకారంతో ప్రవేశపెట్టిన ‘జీవన్ ప్రమాణ్ యాప్’ ప్రస్తుతం సాంకేతిక సమస్యలతో మొరాయిస్తోంది. ప్రతి ఏడాది నవంబర్ నెలలో పెన్షనర్లు బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్ లేదా ఫేస్ ఆథెంటికేషన్ ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌ను ఆన్‌లైన్‌లో సమర్పిస్తూ పెన్షన్ పొందుతున్నారు. అయితే, గత వారం రోజులుగా యాప్ మరియు వెబ్‌సైట్‌లో తీవ్రమైన సాంకేతిక లోపాలు తలెత్తడంతో పెన్షనర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించేందుకు ప్రయత్నించిన పలువురు రిటైర్డ్ ఉద్యోగులకు జీవన్ ప్రమాణ్ వెబ్‌సైట్ సరిగా పనిచేయడం లేదు. ఒకవేళ తెరుచుకున్నా ఆధార్, మొబైల్, బ్యాంక్ వివరాలు నమోదు చేసిన తరువాత ఓటీపీ అందకపోవడం వల్ల ప్రక్రియ పూర్తి కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే యాప్‌లో “టైప్ ఆఫ్ పెన్షన్” ఎంపిక చేసిన తరువాత “సెంట్రల్ గవర్నమెంట్/ ఆటానమస్” ఆప్షన్ ఎంచుకున్నప్పటికీ, “సాంక్షన్ అథారిటీ”లో కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ అథారిటీ లేదా డిస్బర్సింగ్ ఏజెన్సీ ఎంపికలు కనిపించకపోవడం మరో ప్రధాన సమస్యగా మారింది. ఈ సమస్యలపై సిఎంపిఎఫ్ఓ అధికారులను సంప్రదించగా, విషయం ఇప్పటికే జీవన్ ప్రమాణ్ యాప్ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. ఈ నేపథ్యంలో, సంబంధిత అధికారులు తక్షణమే




యాప్‌లోని సాంకేతిక లోపాలను సరిదిద్దాలని బొగ్గు విశ్రాంత ఉద్యోగులైన పెన్షనర్లు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, ఈ సమస్యల కారణంగా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించలేకపోయిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సంబంధిత వర్గాలు సూచిస్తున్నాయి. ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో మాత్రమే, అవసరమైన కేంద్రాల ద్వారా లేదా డిజిటల్ విధానంలో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించుకునే అవకాశం ఉందని తెలిపారు.

**-- పెన్షనర్లకు సూచనలు**

సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు ఆందోళన చెందకుండా, అధికారుల సూచనలను అనుసరించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్, మంచిర్యాల సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు రాళ్లబండి రాజన్న ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## మంచిర్యాల ఐడీఓసీ కార్యాలయంలో భోజన విరామ సమయంలో ఉద్యోగ జేఏసీ నిరసన



**మంచిర్యాల, 17, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** తెలంగాణ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం మంచిర్యాల జిల్లా ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. టీజీజేఏసీ రాష్ట్ర కార్యవర్గం తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, సెక్రటరీ జనరల్ శ్రీమతి వనజా రెడ్డి ల నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రంలో తెలంగాణ రెండవ పీఆర్‌సీని శివశంకర్ కమిటీ నుంచి తెప్పించి 51 శాతం ఫిట్‌మెంట్‌తో వెంటనే అమలు చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను అమల్లోకి తీసుకురావాలని, 13 వేల కోట్లకు పైగా ఉన్న పెండింగ్ బిల్లులను ఒకేసారి విడుదల చేయాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీస్ )ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఒపీస్ )ను అమలు చేయాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన 63 డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ కో–చైర్మన్లు పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, భూముల రామ్మోహన్, శ్రావణ్ కుమార్, నాగుల గోపాల్, చక్రపాణి, శ్రీనివాసరావు, వేణుగోపాల్, సుమిత్, రమేష్, సునీత, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కంటి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**జైపూర్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని ఎల్కంటి గ్రామంలో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ, ప్లాంట్ ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని ఉన్నతాధికారుల సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ శిబిరాల ద్వారా గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని, ముందస్తుగా వ్యాధి నివారణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ పవన్ మాట్లాడుతూ ఈ శిబిరంలో సుమారు 40 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు.

# నూతన అడిషనల్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఎస్పీ నాయకులు



**మంచిర్యాల, 17, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ)గా నియమితులైన వడాల రాములు ను బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీఎస్పీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ కాదాసి రవీందర్, జిల్లా ఈసీ సభ్యురాలు సెట్టి ప్రవళిక, ఎం.డి. మాతిన్ ఖాన్, బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గోమాస బ్రహ్మానందం, మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్, బామ్‌సెఫ్ జిల్లా కన్వీనర్ సెట్టి శంకరయ్య, అడ్వకేట్ నటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.నూతన బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ కలెక్టర్‌కు వారు శుభాకాంక్షలు తెలియజేసి, జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# వైద్య బృందం ఆధ్వ ర్యంలో కుష్ట లేప్రోజీ సర్వే, ఫైలేరియా పై అవగాహన

**గర్భిణీ మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు పాల్గొన్న సర్పంచ్ మోర్లే పార్వతి వార్డ్ సభ్యులు**





**ఏప్రిల్ 17, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గం కౌటాల మండల పరిధిలోని కన్నెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో పలు ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించారు.. గ్రామంలో గర్భిణీ మహిళల కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు కుష్టు (లేప్రోజీ ) సర్వే మరియు పైలేరియా అవగాహన కార్యక్రమాలు కల్పించారు. గర్భిణీ మహిళలకు షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. తల్లీ-బిడ్డల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. అదేవిధంగా గ్రామంలో కుష్టు వ్యాధి సర్వే నిర్వహించి, పైలేరియా బాధితులకు పాదరక్షలు పంపిణీ చేశారు. కుష్టు, పైలేరియా వ్యాధుల లక్షణాలు, వ్యాప్తి మార్గాలు, చికిత్స విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇప్పటికే పాజిటివ్ కేసులు ఉన్న వారు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోర్లే సమత, గ్రామపంచాయతీ సెక్రటరీ, ఎం ఎల్ హెచ్ పి ఫౌజియా, ఏ ఎన్ ఎం పెంటుబాయి, పి సి ఏ సుజాత, ఓ ఆర్ డబ్లు,స్వప్న, ఆశా కార్యకర్త అనిత, అంగన్‌వాడీ వర్కర్ హేమావతి, గ్రామ వార్డ్ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల ఇంచార్జ్‌కి ఘన సన్మానం



**జైపూర్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** జైపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్సాహం కనిపించింది. కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్‌గా ఎన్నికైన ఆకారం రమేష్‌కు శుక్రవారం ఘన సన్మానం నిర్వహించారు.స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఇంచార్జ్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం రమేష్ మండలంలో పర్యటించి పార్టీ పరిస్థితిని సమీక్షించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుసుకుని వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.అలాగే రాబోయే ఎన్నికల దృష్ట్యా బూత్ లెవల్ ఏజెంట్ల ఎంపిక ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత పత్రాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంబల్ల రవి,మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడికి గౌరవ డాక్టరేట్ ఎంపిక

**ఈ నెల 19న పూణేలో డాక్టరేట్ అవార్డు అందుకోనున్న మహుల్కర్**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్‌కు లూసియానా అమెరికన్ యూనివర్సిటీ (పూణే) గౌరవ డాక్టరేట్ ప్రకటించింది.ఈ నెల 19న ఆదివారం యూనివర్సిటీలో ఈ అవార్డును ఆయన స్వీకరించనున్నారు. సామాజిక సేవా రంగంలో ఆయన చేసిన కృషిని గుర్తించిన యూనివర్సిటీ ఈ గౌరవాన్ని అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కాకతీయ యూనివర్సిటీలో సోషియాలజీ ఎం.ఏ, ఉస్మానియా యూనివర్సిటీలో ఎం.ఫిల్ పూర్తి చేసిన అశోక్ మహుల్కర్, దళిత--గిరిజన అభివృద్ధి, అంబేద్కరిజం, బౌద్ధ ధర్మ ప్రచారం రంగాల్లో దీర్ఘకాలంగా సేవలందిస్తున్నారు.వాంకిడి కేంద్రంగా “క్రీడ్” (సెంటర్ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డెవలప్‌మెంట్) స్వచ్ఛంద సంస్థను స్థాపించి మారుమూల గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. అలాగే ఐటిడిఏ ప్రాజెక్ట్‌లో పనిచేసి గిరిజనాభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెంటర్ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా, అలాగే భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా గ్రామస్థాయిలో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. బుద్ధుడి బోధనలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.అదేవిధంగా లక్ష్మణ సేవాసదన్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా ఉచిత వైద్య సేవలు, మెడికల్ క్యాంపులు, యువత కోసం క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇటీవల భూటాన్‌లో జరిగిన బుద్ధ దమ్మ యాత్రలో పాల్గొని బెస్ట్ ప్రమోటర్ అవార్డు పొందినట్లు తెలిపారు.అన్ని సేవా కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకుని లూసియానా అమెరికన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌కు ఎంపిక చేసినట్లు అశోక్ మహుల్కర్ తెలిపారు.

# యాప్ ఇన్స్పెక్షన్ షాక్

**గ్రామాల్లో లోపాలపై అధికారుల ఫైర్**



**జైపూర్, ఏప్రిల్ 17:** ప్రజా జ్యోతి జైపూర్ మండలంలోని వేలాల, పౌనూర్, శివ్వారం గ్రామ పంచాయతీల్లో యాప్ ఇన్స్పెక్షన్ సందర్భంగా అధికారులు సీరియస్‌గా స్పందించారు.పర్యటనలో భాగంగా గ్రామాల్లో ఉన్న లోపాలను గుర్తించి, సిబ్బందికి హెచ్చరికలు జారీ చేశారు.పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు 15వ ఫైనాన్స్ నిధుల ఖర్చులను పరిశీలించిన అధికారులు రికార్డులు సక్రమంగా ఉండాలని స్పష్టం చేశారు,ఖర్చు చేసిన ప్రతి రూపాయి పనిలో కనిపించాలి అంటూ క్లియర్ మెసేజ్ ఇచ్చారు.గ్రామాల్లో పారిశుధ్యం పరిస్థితిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఎక్కడా ప్లాస్టిక్ చెత్త కనిపించకూడదని అల్టిమేటం జారీ చేశారు. తాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు.వీధి దీపాల పనితీరును తనిఖీ చేసి, పనిచేయని లైట్లను వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే సమస్యలు తలెత్తుతాయని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.పచ్చదనం పెంపుపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చెప్పారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. సూచనలు అమలు చేయకపోతే చర్యలు తప్పవని అధికారుల గట్టి హెచ్చరిక ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వేలాల సర్పంచ్ దేగ స్వప్న నగేశ్, పౌనూర్ సర్పంచ్ వేముల సుధ,శివ్వారం సర్పంచ్ అంజన్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు సాగే రాకేష్,ఎం. బాస్కర్,జి. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల, ఉపాధ్యాయుల దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.



**జన్నారం,ఏప్రిల్17(ప్రజాజ్యోతి)** తెలంగాణ ఉద్యోగులు, అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికుల మరియు పెన్షనర్ల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం రోజున టిజిఇజెసి రాష్ట్ర నాయకులు జాడి రాజన్న ఆధ్వర్యంలో తాసిల్దార్ బక్కయ్యకు వినతిపత్రం అందజేశారు. భోజన విరామ సమయంలో ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న సుమారు రూపాయలు 13000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15.25 లక్షల ఉద్యోగుల పెన్షనర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఏవైతే మేము కోరిన నాలుగు ప్రధాన డిమాండ్లతో పాటు ఇతర 64 పెండింగ్ అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో టి జి జేఏసీ నాయకులు కట్ట రాజమౌళి, తుంగూరి గోపాల్, అనుముల రాజన్న, సత్యనారాయణ, నరసయ్య, శ్రీనివాస్, భూమన్న, బుచ్చన్న, రాజారావు తదితరులు పాల్గొన్నారు

# భువనేశ్వర్‌లో సీఐఎల్ స్టాండర్డైజేషన్ కమిటీ జేబీసీసీఐ సమావేశం

**9.4.0 నిబంధనపై తీవ్ర చర్చలు -- కార్మిక సంఘాల విభిన్న అభిప్రాయాలు**

**మంచిర్యాల, 17, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ఒడిస్సా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌లో కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) స్టాండర్డైజేషన్ కమిటీ జేబీసీసీఐ-యొక్క 7వ సమావేశం ను శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ కార్మిక సంఘాల నాయకులు, సీఐఎల్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. సమావేశంలో ముఖ్యంగా ఎన్‌సీడబ్ల్యూఏలోని 9.4.0 నిబంధనపై విస్తృత చర్చ జరిగింది. వైద్యపరంగా అనర్హులైన కార్మికుల కేటగిరీ అయిన 9.4.0ను రద్దు చేయాలని సీఐఎల్ యాజమాన్యం ప్రతిపాదించినట్లు తెలిసింది. అయితే ఈ ప్రతిపాదనను హెచ్‌ఎంఎస్ నాయకుడు శివకుమార్ యాదవ్‌తో పాటు బీఎంఎస్, సీఐటీయూ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. మరోవైపు ఏఐటీయూసీ మాత్రం యాజమాన్యం ప్రతిపాదనకు మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా హెచ్‌ఎంఎస్ నాయకుడు శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ, 9.4.0 నిబంధనను రద్దు చేయడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఈ నిబంధన ప్రకారం వైద్యపరంగా అనర్హులైన కార్మికులపై ఆధారపడిన వారికి ఉపాధి కల్పించే అవకాశం ఉన్నప్పటికీ, 2017 నవంబర్ 18 నుంచి ఈ ప్రయోజనం అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఈ అంశం పార్లమెంట్ వరకు వెళ్లిన నేపథ్యంలో సమస్య పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సమయంలో కారుణ్య నియామకాల కోసం రూపొందించిన ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్‌ఓపీ)పై ఉపసంఘం నివేదికను కూడా సమావేశంలో చర్చించారు. ఎస్‌ఓపీ ఉన్నప్పటికీ నిర్దేశిత గడువులో నియామకాలు జరగడం లేదని, ఆధారపడిన కుమార్తెలు ఉపాధి కోసం కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. గతంలో విడుదలైన ఐఐ-16 ఉత్తర్వుల అమలుపై కూడా చర్చ జరిగింది. యాజమాన్యం జూన్ 2024 నుంచి అమలు చేసిన ఈ ఉత్తర్వులను యూనియన్లు వ్యతిరేకిస్తూ, జూలై 1, 2021 నుంచే అమలు చేయాలని డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో ఏర్పాటైన ఉపసంఘం సిఫార్సుల మేరకు, ఐఐ-16ను 2021 జూలై 1 నుంచి అమలు చేయడానికి స్టాండర్డైజేషన్ కమిటీ అంగీకరించింది. అదేవిధంగా పురుష బొగ్గు కార్మికులకు బూడిద రంగు చొక్కా, నల్ల ప్యాంటును అధికారిక డ్రెస్ కోడ్‌గా ఖరారు చేశారు. మహిళల డ్రెస్ కోడ్‌పై సీఐఎల్ మానవ వనరుల డైరెక్టర్ తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సమావేశంలో పలు ఇతర కార్మిక సంక్షేమ అంశాలపై కూడా చర్చించారు .సింగరేణి నుంచి పవన్ కుమార్ (బి ఎం ఎస్ ), రియాజ్ అహమ్మద్ (హెచ్ ఎం ఎస్ ) లు పాల్గొన్నారు .

**భువనేశ్వర్ (ఒడిశా)లో జరిగిన ప్రామాణికరణ కమిటీ ఏడవ సమావేశ నిర్ణయాలు..సంఘం లేవనెత్తిన అంశాలు అండ్ యాజమాన్యం ఆమోదించిన/హామీ ఇచ్చిన నిర్ణయాలు ఈ విధంగా ఉన్నాయి......**

జే.బి.సి.సి ఐ -12ను త్వరగా ఏర్పాటు చేయాలని సంఘం డిమాండ్ చేసింది. 2) డ్రెస్ కోడ్-2026 ప్రకార్యం పురుషులకు




గ్రే కలర్ షర్ట్, బ్లాక్ ప్యాంట్. మహిళలకు మెరూన్ మరియు బ్లాక్ కలర్ డ్రెస్ ఉంటుంది. ఆశ్రిత ఉద్యోగం – కొత్త ఎస్.ఓ పి : కార్మికుడు మరణించిన సమాచారాన్ని కంపెనీకి మూడు నెలల్లోపు ఇవ్వడం తప్పనిసరి. ఉద్యోగం కోసం దరఖాస్తును కంపెనీ యాజమాన్యానికి 3 సంవత్సరాల లోపు ఇవ్వాలి. మహిళా సెక్యూరిటీ గార్డ్ ఎంపిక: డిపార్ట్‌మెంటల్ మహిళా సెక్యూరిటీ గార్డ్ ఎంపికకు ఎత్తు 4.8 అంగుళాలు ఉండాలని ఆమోదం లభించింది. ప్రోత్సాహక రాశి రూ.1 లక్ష: డిపార్ట్‌మెంటల్ అనుమతితో ఎలక్ట్రిక్ సూపర్‌వైజర్, మైనింగ్ సర్దార్, సర్వేయర్ పరీక్ష పాసైన కార్మికుడు ఆ సర్టిఫికెట్‌ను కంపెనీలో సమర్పిస్తే, కంపెనీ ఏకమొత్తంగా రూ.1 లక్ష ప్రోత్సాహక రాశి ఇచ్చి అదే పనిలో నియమిస్తుంది. గంభీర అనారోగ్యం – స్పెషల్ లీవ్: తీవ్ర అనారోగ్యంతో స్పెషల్ లీవ్‌లో ఎక్కువ కాలం ఉన్న ఉద్యోగులందరికీ మెడికల్ అన్‌ఫిట్ అయ్యే వరకు 100 శాతం పూర్తి వేతనం చెల్లించాలని సంఘం డిమాండ్ చేయగా, యాజమాన్యం సానుకూల చర్యకు హామీ ఇచ్చింది. ఐటిఐ తర్వాత 2 సంవత్సరాల డిప్లొమా పాసైన ఉద్యోగిని కూడా డిపార్ట్‌మెంటల్ పదోన్నతి పరీక్షకు అర్హుడిగా పరిగణించాలని సంఘం కోరగా, యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. పదోన్నతిపై ఆర్థిక లాభం అనగా డిపార్ట్‌మెంటల్ పరీక్షలో పదోన్నతి పొందిన వారికి ఇంతవరకు ఇంక్రిమెంట్ ఇవ్వడం లేదు. వారందరికీ ఆర్థిక లాభం ఇవ్వాలని కోరగా, యాజమాన్యం 31, మే, 2026 నాటికి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చింది. కాంట్రాక్ట్ కార్మికులకు బీమా పథకం లో బొగ్గు పరిశ్రమలో చిన్న కాంట్రాక్టర్ల కింద పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులను కార్పొరేట్ శాలరీ అకౌంట్‌లో చేర్చకపోవడం వల్ల ప్రమాద మరణం సంభవిస్తే రూ.40 లక్షల బీమా లాభం అందడం లేదు. కావున వారందరికీ కార్పొరేట్ శాలరీ అకౌంట్ తెరవాలని సంఘం డిమాండ్ చేయగా, యాజమాన్యం త్వరలో అమలు చేస్తామని హామీ ఇచ్చింది. తల్లిదండ్రుల పెన్షన్ – మెడికల్ రెఫరల్ ప్రకారం ఉద్యోగి పెన్షన్ పొందుతున్న తల్లిదండ్రుల పెన్షన్‌ను ఆదాయంగా పరిగణించకుండా 10 వేల పరిమితిని తొలగించి మెడికల్ రెఫరల్ సౌకర్యం కల్పించాలని సంఘం డిమాండ్ చేయగా, యాజమాన్యం త్వరలో సానుకూల చర్య తీసుకుంటామని హామీ ఇచ్చింది. ఆదివారం మరియు పి ఎచ్ డ్యూటీ రోజుల్లో ఆన్ డ్యూటీలో బయట ఉంటే షాప్ పోర్టల్ లో నమోదు కాకపోవడం వల్ల ఆ రోజుల వేతనం రావడం లేదు. ఈ అంశాన్ని సంఘం లేవనెత్తగా, యాజమాన్యం అంగీకరించి షాప్ లో నమోదు కాకపోతే మాన్యువల్‌గా నమోదు చేసి వేతనం చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన బాసర మండల బిజెపి అధ్యక్షులు

**పుట్నాల సాయినాథ్ పటేల్**

**బాసర ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు బాసరలోని పలు సమస్యలపై సాయినాథ్ రామచంద్ర రావు గారికి వివరించారు సానుకూలంగా స్పందించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు త్వరలో బాసరలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం తో సంతోషం వ్యక్తం చేసిన బిజెపి బాసర మండల అధ్యక్షులు సాయినాథ్ పటేల్ నాయకులు గణేష్ తదితరులు ఉన్నారు



## పేదల గృహ కలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: సుగుణక్క



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ పట్టణం ఒకటవ వార్డు పరిధిలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు నిర్మించుకున్న నూతన గృహానికి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కాప్రే అనిల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, స్థానిక కౌన్సిలర్ జాడి వినోద్‌లతో కలిసి సుగుణక్క నూతన గృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గృహప్రవేశం చేశారు. అనంతరం గృహ యజమానికి నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. పేదలకు సొంత ఇల్లు కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాల ద్వారా వేలాది కుటుంబాలకు గృహ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబం గౌరవప్రదమైన జీవితం గడపాలంటే సొంత ఇల్లు అత్యంత అవసరమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి ముందుకు సాగుతోందని అన్నారు. భవిష్యత్తులో కూడా పేదల అభివృద్ధికి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన ఉపాధ్యాయ సంఘాలు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం వాంకిడిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. తహాశీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా కోరారు. ప్రధానంగా రెండో పీఆర్‌సీని తక్షణమే అమలు చేయాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. అలాగే గత కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతభత్యాలు, బిల్లులు, ఇతర ఆర్థిక ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు .విద్యా వ్యవస్థ బలోపేతానికి ఉపాధ్యాయుల సంక్షేమం అత్యంత కీలకమని, అయితే తమ న్యాయమైన హక్కులు ఆలస్యమవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరింత తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఆందోళన అనంతరం ఉపాధ్యాయ సంఘాల నాయకులు తమ డిమాండ్లను వివరంగా పేర్కొంటూ వాంకిడి తహాశీల్దార్‌కు డి కవిత కు వినతిపత్రం సమర్పించారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తహాశీల్దార్ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న సబ్ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**అవసరమైన చోట్ల సబ్ సెంట ర్లు ప్రారంభిస్తాం**

**మార్క్ ఫెడ్ ఎం.డిని కలిసిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి)**మొక్కజొన్న రైతుల పంటను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తామని, ఈ పాటికి అన్ని మండలాల్లో మొక్కజొన్న కొ నుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ అన్నారు. శుక్ర వారం ఆయన హైదరాబాద్‌లో మార్క్ఫెడ్ డిఎం శ్రీనివాస్ రెడ్డిని కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ముధోల్ నియోజక వర్గంలో ఎక్కువ మొత్తంలో మొక్కజొ న్న పంట ఉందని, భారీ వర్షాలతో రైతుల నష్టపోయారని ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేపడితే కొంతైనా మేలు జరు గుతుందని ఆయన డిఎంకు తెలియజేశారు. బహిరంగ మార్కెట్లో ధర తక్కువగా ఉన్నందున ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పంట అమ్మితే క్వింటాలుకు 700 రూపాయల వరకు అధిక ధర వస్తుందని, వెంట వెంటనే కొనుగోలు చేపట్టి, పంట అమ్మినా డబ్బుల ను రైతుల ఖాతాల్లో సత్వరం వేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో ప్రధాన కొనుగోలు కేంద్రాలతో పాటు సబ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే పంట అమ్ముకోవడానికి ఇబ్బందులు ఉండవని, ఎక్కడ ఎక్కడ సబ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలో ఆయన రాత పూర్వకం గా ఎండికి వివరించారు. నియోజకవర్గంలో 30 కి పైగా సబ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతు లకు ఇబ్బందులు కలగకుండా అమ్మకానికి పంట తెచ్చిన వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు చేపడతామన్నారు. మొక్కజొన్న రైతులు ఆందోళన పడకుండా తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అ మ్ముకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**-బోథ్ పి ఆర్ టి యు**



**బోథ్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో పి ఆర్ టి యు శాఖ బోథ్ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండవ పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి. అని, అలాగే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా.హెల్త్ కార్డ్ లను అందజేయడమే కాకుండా, సీపీఎస్‌ను రద్దు చేయాలని తెలిపారు. అపరిష్కృతంగా మిగిలిపోయిన సమస్యలను వీలైనంత త్వరలో వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆర్టీవీ ప్రసాద్, సంగు స్వామి, శుభగున్, వేంకట రమణ, పోశెట్టి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు గాజుల నందయ్య, మురళి,రామేశ్వర్ రెడ్డి, బారే గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ లేక,తీవ్ర ఇబ్బందులు పడుతున్న కర్జెల్లి గ్రామస్తులు

**పట్టించుకోని విద్యుత్ అధికారులు**

**సమస్య పరిష్కరించా లని కర్జెల్లి విద్యుత్ ఉప కేంద్రం వద్ద గ్రామస్తుల నిరసన ధర్నా**



**ఏప్రిల్ 17, సిర్పూర్ (టి), నియోజకవర్గ ప్రతినిధి. ప్రజా జ్యోతి:** కొమరంబీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గంలోని చింతల మానేపల్లి మండల పరిధి లోని కర్జెల్లి గ్రామంలో గత 10రోజులనుండి కరెంటు సౌకర్యం లేక రెండు వాడలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న స్థానిక నాయకులు, అధికారులు పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కరెంట్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడు తున్నా మని కర్జెల్లి విద్యుత్ ఉప కేంద్రం కార్యాలయం వద్ద గ్రామస్తులు నిరసన ధర్నా నిర్వహించారు.పలు నినాదాలు చేశారు. గ్రామస్తులు నారాయణ మాట్లాడుతూ.. కరెంట్ సమస్య తీవ్రంగా ఉందని గత 10రోజులనుండి అధికారులకు చెప్పిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, మోటర్లు, ఫ్యాన్ లు పనిచేయక ఇంట్లో ఉండే పరిస్థితి లేదని వేసవి లో ఎండను తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నా మని అన్నారు.ఈ కార్య క్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## కౌటాల, బెజ్జూర్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రానికి కు 5 పడకల డయాలసిస్ కేంద్రం. తోపాటు

**కాగజ్ నగర్ ఆరోగ్య కేంద్రాన్ని 5 పడగల నుంచి 7పడక లకు పెంచుతూ మంజూరు చేసిన**

**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కృతజ్ఞతలు తెలుపుతూ:**

**చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ దండే విటల్ కు**

**ఫోటోలకు అంబేద్కర్ చౌక్ లో పాదాభిషేకం:**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం జానకి రావు:**



**ఏప్రిల్ 17, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)నియో జకవర్గం కౌటాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్ ఫోటోలకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాలభిషేకంచేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం జానకిరావు అనం తరం జానకి రావు మాట్లా దుతూ... ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని కౌటాల మండల ఆరోగ్య కేంద్రాన్ని 5 పడకల డయాలసిస్ కేంద్రము బెజ్జూర్ మండల ఆరోగ్య కేంద్రాన్ని 5 పడకల డయాలసిస్ కేంద్రం అదేవిధంగా కాగజ్ నగర్ లో ఉన్న 5పడకల ఆరోగ్య కేంద్రాన్ని 7 పడకల డయా లసిస్ సెంటర్ పెంచుతూ మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండేవిట్టల్ చిత్రపటాలకు పాలభిషేకం చేశామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం జానకి రావు తెలిపారు.

## ప్రేమ పేరిట మోసం

**కానిస్టేబుల్ ఇంటి ముందు బాధితురాలి నిరసన**



**జైపూర్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** జైపూర్ మండలం ముదిగుంట గ్రామంలో ప్రేమ వ్యవహారం ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామానికి చెందిన సోతుకు సాయి రాజ్ (ఏఆర్ కానిస్టేబుల్) తనను ప్రేమించి మోసం చేశాడని ఆరోపిస్తూ అదే గ్రామానికి చెందిన కురిసింగా నీలిమ ఆందోళనకు దిగింది.శుక్రవారం తన చిన్న బిడ్డతో కలిసి సాయి రాజ్ ఇంటి ముందు కూర్చొని నీలిమ నిరసన వ్యక్తం చేసింది. తనకు న్యాయం చేయాలని, సాయి రాజ్ తనను వివాహం చేసుకోవాలని ఆమె డిమాండ్ చేసింది.ఈ విషయంపై సమాచారం తెలిసిన వెంటనే సాయి రాజ్ కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి వెళ్లిపోయినట్లు స్థానికులు తెలిపారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది.

## ఉపాధ్యాయులు,ఉద్యోగుల దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని

**బెజ్జూర్ లో నల్ల బ్యాడ్జీ లతో నిరసన వ్యక్తం చేస్తూ తాహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించిన (టిజిజేఏసీ) జిల్లా కో చైర్మన్ అబ్దుల్ ఖామర**



**ఏప్రిల్ 17, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి.ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గం బెజ్జూర్ మండల కేంద్రంలో టీజీజేఏసీ (తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యచరణ కమిటీ) ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన డిమాండ్ల పరిష్కారానికై ఈ రోజు బెజ్జూర్ మండల కేంద్రంలో భోజన విరామ సమయం లో నల్ల బ్యాడ్జిలతో నిరస న చేస్తూ స్థానిక తహసీల్దా ర్ కార్యాలయం లో డిటి భీమ్లా నాయక్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఈ సందర్భం గా టీజీజేఏసీ కొమురం భీం జిల్లా కో చైర్మన్ అబ్దుల్ ఖామర్ మాట్లాడుతూ.. పిఆర్సి కమిషన్ రిపోర్ట్ తెప్పించి జూన్ 2 లోపు అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని,ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య కార్డుల మంజూరు చేయాలని, కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్ ) రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్ ) పునరుద్ధరణ చేయాలని, డిమాండ్ చేశారు. 2004 సెప్టెంబర్ 1,కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియ మితులైన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్ ) ను అమలు చేయాలని, మిగిలిన దీర్ఘకాలికంగా ఉన్న (64) అంశాలతో కూడిన పెం డింగ్ లో ఉన్న డిమాండ్ లను సత్వరమే పరిశీ లించి పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఈజెఏసి నాయకులు మినహాజ్ అలీ, పునేష్, డోంగ్రే సంతోష్,శ్యాం, కవిత, జ్యోతి, రమేష్ బాబు,అనసూయా, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 17 ,( ప్రజాజ్యోతి ).** జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్దేశిత గడువుల్లోనే కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు కలుగకుండా కేంద్రాల వద్ద టెంట్లు, త్రాగునీరు, విశ్రాంతి సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు.అలాగే, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయాలు లేకుండా తగినన్ని గన్నీ సంచులు, తూకపు యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వం అందించిన చెక్‌లిస్ట్ ప్రకారం అన్ని సామాగ్రి సమగ్రంగా ఉందో లేదో పరిశీలించి, పరికరాలు సక్రమంగా పనిచేసేలా ముందస్తు తనిఖీలు చేయాలని సూచించారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో నిబంధనలకు అనుగుణంగా రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని, ధాన్యం స్వీకరణలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, మార్క్‌ఫెడ్ ప్రతినిధులు మహేష్, మిలర్స్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండున్నర ఇళ్లలో ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ పూర్తికి కృషి

**ఆదిశగా అడుగులు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

**ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి ఫీల్డ్ విజిట్ జరిపిన కేంద్ర బృందం**




**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి)**వచ్చే రెండేళ్లలో ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వచ్చే విధంగా ప్రయత్నాలు ముమ్మురంగా సాగుతున్నాయని అందుకు తన వంతు స హాయశక్తులకు కృషి చేస్తామ ని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్ స్పష్టం చేశారు. ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి ప్రస్తుతం రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాలు స్థలం అందుబాటు లో ఉందని మరో 450 ఎకరాల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం ఆ భూమిని సేక రించి కేంద్ర ప్రభుత్వానికి అప్ప గించినట్లయితే వచ్చే జూన్ మాసంలో శిలాఫలకం వేసే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉందని ఆయన చెప్పారు. ఆ దిలాబాద్‌లో ప్రతి పాదిత ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పై సాధ్య త అధ్యయనం కోసం రక్షణ శాఖ అధికారులు, పౌర విమా నయాన మంత్రిత్వ శాఖ అధి కారులు, ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏ ఐ) అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు శుక్రవారం సంయుక్తంగా ఫీల్డ్ విజిట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ నిర్మాణ సాధ్య తపై రక్షణ శాఖ, ఎఎఐ, రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త భాగస్వా మ్యంతో అధ్యాయనం చేయ డానికి కేంద్ర మంత్రిత్వ శాఖలు ఈ ఫీల్డ్ విజిట్‌ను ఏర్పాటు చేయడం ఆనందకరమని తెలిపారు. ఎయిర్పోర్ట్ నిర్మాణానికి ప్రభుత్వం ఆశిస్తున్న 11 వందల ఎకరాలు అందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ ఎయి ర్ఫోర్స్ నిర్మాణానికి మరో వెయ్యి ఎకరాలు అవసరం ఉం దని కేంద్ర ప్రభుత్వం రక్షణ శాఖ అధికారులు అడుగుతు న్నారని అందుకు రాష్ట్ర ప్రభు త్వంతో చర్చించి ఏర్పాట్లు చేసే యోచనలో ఉన్నట్లు పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరో వెయ్యి ఎకరాలు సేకరించి ఇచ్చినట్లయితే ఎయిర్ ఫోర్స్ కూడా ఏర్పాటు అయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఎయిర్పోర్ట్, ఎయిర్పోర్స్ అదిలాబాదులో ఏర్పాటు అయినట్లయితే అదిలాబాద్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందే అవకాశం ఉం దని అంతేకాకుండా ఇండ స్ట్రియల్ పార్క్ ఏర్పాటు యోచనలో కూడా కేంద్ర ప్రభుత్వం ఉందని, అందుకు ఏరియల్ సర్వే కూడా అయినట్లు ఆయ న పేర్కొన్నారు. ఎయిర్ పోర్ట్ స్థలం పక్కనే ఉన్న సిసి ఐ స్థ లాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం ఏయిర్ పోర్టు స్థలంలో విలీనం చేసేందుకు ఆలోచిస్తుందని పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమా న్ని ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వం, సంబంధిత కేంద్ర మంత్రులు, తెలంగాణ ము ఖ్య మంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞ తలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఢిల్లీలో జరిగే తదుపరి మూడు శాఖల సమా వేశంలో ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ ప్రాజెక్ట్ పై మరింత స్పష్టత వస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

**సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**

ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ కు సంబంధించి ల్యాండ్ సర్వే లొ డిఫెన్స్ ఎయిర్ ఫోర్స్ అథా రి టీ అఫ్ ఇండియాకు సంబం దించిన ఉన్నత అధికారులతో కలిసి ల్యాండ్ సర్వే లొ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కూ డా పాల్గొన్నారు. ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ తో పాటు మాజీ డీసీ సీ అధ్యక్షులు సాజీత్ ఖాన్, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రట రీ సుజాత, రాష్ట్ర కిసాన్ కాం గ్రెస్ జనరల్ సెక్రటరీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నా యకులు దౌలత్ రావు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స ర్వేల పేర్లతో బీసీలను అవ మాన పరుస్తున్నాయి

**మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి)**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునర్విభజన, సమగ్ర కుటుంబ సర్వే పేరుతో బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని మాజీమంత్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న ధ్వజమెత్తారు. పట్టణంలో ని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాల యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని ప్రభు త్వాల విధానాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సీఎం రేవం త్ రెడ్డి ఉపకులాల సర్వేలో బీసీలను తక్కువ చేసి చూపి స్తూ బీసీలను అవ మానపరు స్తున్నారని అన్నారు. ప్రధాని, ముఖ్యమంత్రి ఇద్దరు సర్వేల పేరుతో బీసీలను అవమాన పరుస్తున్నారని ఆరోపించారు. బీసీ సమగ్ర గణనపై కాంగ్రెస్ మంత్రులు సైతం అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. బీసీలపై ముఖ్యమంత్రికి చిత్త శుద్ధి ఉంటే మండలాలను పై లెట్ ప్రాజెక్టుగా ఎన్నుకుని స ర్వే జరపాలని డిమాండ్ చేశా రు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ప్రజల ముం దుంచు తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నెల వ సం త్, దాసరి రమేష్, అశోక్ స్వామి, సేవ్వ జగదీష్, గంగయ్య, ధరవేణి రాము, జంగిలి ప్రశాంత్, కలిమ్, వెంకట్ రెడ్డి, కొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుమారి పాఠశాలలో మిన్నంటిన వార్షికోత్సవ సంబరాలు



**నేరడిగొండ ఏప్రిల్ 17( ప్రజా జ్యోతి )**మండలంలోని కుమారి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీ ఎస్ ) వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణం లో, ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఆగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.పాఠశాలలో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతను దృష్టిలో ఉంచుకుని, అడిగిన వెంటనే విద్యార్థుల భవిష్యత్తు కోసం ఒక విద్యా వాలంటీర్ (లక్ష్మి)ని ఏర్పాటు చేసినందుకు గాను సర్పంచ్ మరియు ఉప సర్పంచ్‌లకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది. గ్రామంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి వారు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఉపాధ్యాయ బృందం కొనియాడారు. మున్ముందు కూడా పాఠశాల అభివృద్ధికి ఇదే రీతిన తోడ్పాటు అందించాలని వారు కోరారు.

**పాల్గొన్న ప్రముఖులు:**

ఈ కార్యక్రమంలో గాజిలి వార్డు మెంబర్ శంభు, గ్రామ పెద్దలు మాజీ జెడ్పీటీసీ భీమ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కుమారి కాంప్లెక్స్ హెచ్ఎం మధుసూదన్, పాఠశాల చైర్మన్ కీర్తి, ఎంపీపీఎస్ కుమారి పీఎస్‌హెచ్ఎం గంగాధర్, ఉపాధ్యాయులు శివలీల, జాదవ్ వాణీశ్రీ,, సీఆర్‌పీ సురేందర్, అంగన్వాడీ టీచర్ సుమలత, విద్యా వాలంటీర్ లక్ష్మి మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి



**బోథ్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** బోథ్ నియోజకవర్గంలో జొన్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని బోథ్ కాంగ్రెస్ నాయకులు రాజు యాదవ్ ఆధ్వర్యంలో మార్క్ పెడ్ ఎండి వి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి ఆడే గజేందర్ ల సహకారంతో కొనుగొళ్ల ప్రక్రియ వేగవంతం అవుతున్నట్లుగా పేర్కొన్నారు. అలాగే ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్లినట్టుగా తెలిపారు. ప్రజా రైతుల ప్రభుత్వం అన్నదాతలకు అండగా ఎల్లవేళలా ఉంటుందని ప్రజా ప్రభుత్వం అతి త్వరలోనే కొనుగోలు చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల ఆర్డర్ కాపీని జారీ చేయాలని కోరినట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చట్ల ఉమేష్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు నరసింహ దాస్, యువ నాయకుడు అలపాటి అచ్యుతానంద రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వాసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 17 ,( ప్రజాజ్యోతి ).** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలు, రోజువారీగా ఆసుపత్రుల్లో సగటున నమోదవుతున్న ఓపి లు, తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వా సుపత్రుల్లోకి వైద్యం కోసం వచ్చే రోగులకు సేవా దృక్పథంతో వైద్యం అందించాలన్నారు. ముఖ్యంగా గర్భిణులు, చిన్నారులు, వృద్ధులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. ఆసుపత్రులలో అవసరమైన మందులు అవసరాన్ని బట్టి ఇండెంట్ పెట్టి సమకూర్చుకోవాలన్నారు. అన్ని రకాల రిజిస్టర్లను పకడ్బందీగా నమోదు చేయాలని తెలిపారు. ఆసుపత్రులకు వచ్చే జనాలకు వివిధ విభాగాల సమాచారం తెలిసేలా బోర్డులు ఖచ్చితంగా ఉండాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల మెరుగుదల కొరకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, అధికారులు సౌమ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ లో కాంగ్రెస్ నిరసన

**ప్రధాని మోడీ బిజెపి ఎంపీ తేజస్వి సూర్యల దిష్టి బొమ్మ దహనం**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి)** బిజెపి ఎంపీలు తెలంగాణ పట్ల చేసిన అనుచిత వ్యా ఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ రోడ్డెక్కింది. పార్లమెంటులో బిజెపి ఎంపీలు చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. జరిగిన పార్లమెంట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అపహస్యం చేస్తూ తెలంగాణ రాష్ట్ర అవ తరణను పాకిస్థాన్ విభజన తో పోల్చిన బిజెపి ఎంపీ తేజ స్వి సూర్య కు వ్యతిరేకంగా ఆదిలాబాద్ పట్టణంలో ఎన్టీ ఆర్ చౌరస్తా వద్ద డీసీసీ అధ్య క్షుడు డా నరేష్ జాదవ్ ఆధ్వ ర్యంలో భారీ నిరసన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, బి జెపి ఎంపీ తేజస్వి సూర్యల దిష్టిబొమ్మ దహనం చేశారు. మోడీ డౌన్ డౌన్, బిజెపి డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ మీడియాతో మాట్లాడుతూ. బిజెపి ఎంపీ పార్లమెంటులో తెలం గాణ ఏర్పాటును పాకిస్తాన్ తో పోల్చడం సిగ్గుచేటని, బి జెపి నాయకులు తెలంగాణ ఏర్పాటును తెలంగాణ ప్రజల మనోభావాలను గత పదిసం వత్సరాలుగా పదేపదే కించప రుస్తూ ఉన్నారని, తెలంగాణ కు నిధులు కేటాయించడంలో గాని, రైల్వే లైన్లు కేటాయించ డలో గాని, యూనివర్సిటీలు ఏర్పాటు చేయడంలో తెలం గాణకు మొండి చేయి చూపి స్తున్న బిజెపి ప్రభుత్వం, తెలం గాణ ప్రజల మనోభావాలు కిం చపరచడంలో ప్రతిసారి ముందుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి ఎంపీ తేజస్వి సూర్యలతో తెలంగాణ 8 మంది బి జెపి ఎంపీలు క్షమాపణలు చె ప్పించాలని లేనియెడల తెలం గాణ బీజేపీ ఎంపీ లు రాజీనా మా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు మాజీ డిసిసి సాజిద్ ఖాన్ మాజీ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గంద్రత్ సుజా త, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గి మ్మ దీపక్, సుధాకర్ గౌడ్, జి ల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు గౌలి సంజయ్, బండి దేవి దాస్ చారీ, అక్తర్ అలీ, ధర్మ పురి చంద్ర శేఖర్, తులసి రా మ్, మున్సిపల్ కౌన్సిలర్లు మెహబూబ్,మంగేష్ జీషాన్, సరిత మల్లయ్య,చరణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపా ధ్యక్షులు పరమేశ్వర్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు సామా రూపేష్ రెడ్డి, దౌలత్ రావు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వంలో కదలిక
# చిగురి స్తున్న ఆర్టీజన్ ల ఆశలు





## ఉప ముఖ్యమంత్రి బట్టి హామీ
## సమ్మె విరమించిన ఆర్టీజన్ లు

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి)** సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ శాఖ ఆర్టిజన్ లుగత పది రోజులుగా చేస్తున్న సమ్మె కు ప్రభుత్వంలో కదలిక వ చ్చింది. చర్చల ద్వారా సమ స్యలు పరిష్కరిస్తామని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హామీ ఇవ్వడంతో విద్యుత్ ఆర్టిజన్లు సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో విద్యుత్ శాఖ ఆర్టిజన్‌లలో ఆశలు చిగురుస్తున్నాయి. ప్రజాభవన్‌లో శుక్రవారం విద్యుత్ శాఖ ఆర్టిజన్ల జేఏసీ నాయకులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుని కలిసి తమ సమస్యలను వివరించారు. సమస్యల పరిష్కారానికి చర్చల ద్వారానే ముందుకు వెళ్లాలని, ట్రాన్స్కో సిఎండితో వెంటనే సమావేశమై అంశాల పై చర్చించాలని ఉప ముఖ్య మంత్రి బట్టి ఆదేశించారు.ఈ సందర్భంగా ఆర్టిజన్ల జేఏ సీ చైర్మన్ సతీష్ రెడ్డి మాట్లా డుతూ, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ట్రాన్స్కో సిఎండితో చర్చలు జరగనున్న నేపథ్యంలో వెంటనే సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి, ఉన్నతాధి కారులతో చర్చలకు అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్కమల్లు మాట్లాడుతూ, ఉద్యోగులు ప్రజలను మెప్పించే విధంగా పనిచేయాలని సూచించారు. వేసవిలో విద్యుత్ డిమాండ్ అత్యధికంగా ఉన్న ఈ సమయంలో అకస్మాత్తుగా సమ్మెకు వెళ్లడం సరికాదని పేర్కొన్నారు. సమస్యలన్నీ చ ర్చల ద్వారానే పరిష్కారం అ వుతాయని, ప్రజా ప్రభుత్వం మానవీయ కోణంలో ఉద్యో గుల సమస్యలను పరిశీలిస్తుందని తెలిపారు.విద్యుత్ శాఖ ఉద్యోగ సంఘాల నాయ కులు ఎప్పుడు వచ్చినా ప్రభు త్వం చర్చలకు సిద్ధంగా ఉం టుందని, ఆర్థిక భారం లేకుం డా పరిష్కరించగలిగే అంశాల పై ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ తో చర్చలు జరిపి సమ స్యల పరిష్కారానికి కృషి చే స్తామని ఉప ముఖ్య మంత్రి హామీ ఇచ్చారు.ఈ సమావే శంలో ఎమ్మెల్సీ అద్దం కిద యాకర్, ఆర్టిజన్ల జేఏసీ నా యకులు పాల్గొన్నారు.

## సోనాల ప్రయాణికుల దప్పిక తీర్చిన గ్రామపంచాయతీ పాలక వర్గం



**సోనాల, ఏప్రిల్ 17:(ప్రజాజ్యోతి)** ఎండలు మండిపోతున్న వేళ పాదచారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు సోనాల గ్రామపంచాయతీ పాలక వర్గం గొప్ప మనసు చాటుకుంది. గ్రామ పరిధిలోని ప్రయాణ ప్రాంగణం లో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రయాణికుల దప్పిక తీరుస్తున్నారు.

## నూతన ఎంపీడీవోను మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు



**లక్ష్మణ చాంద, ఏ ప్రిల్ 17 (ప్రజాజ్యోతి)** ఇటీవల లక్ష్మణ చాంద నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన రమాకాంత్ ను శు క్రవారం రోజున కాంగ్రెస్ నాయకులు కలిశారు.వీరిలో నిర్మల్ మార్కెట్ వ్యవసాయ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, డిసిసిబి ఉపాధ్యక్షులు రఘునందన్ రెడ్డి ఎంపీడీవోను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, మాజీ ఎంపీపీ కేశం లక్ష్మి రమేష్, వద్యాల్, కనకాపూర్ సర్పంచులు పసుపుల నరేష్, రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకరి సురేష్, ఆత్మ డైరెక్టర్ రవి, బిట్లింగు రజినీకాంత్, కల్లెద భూమన్న, బొజ్జ వెంకటి పాల్గొన్నారు.

## 5 గురికి డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక రోజు జైలు శిక్ష

**9 మందికి జరిమానా బోథ్ కోర్టు లో ఒకరోజు సోషల్ సర్వీస్**

**16 మందికి జరిమానా ఇచ్చోడ ఇన్స్పెక్టర్ బండారి రాజు**

**శిక్ష విధించిన జేఎఫ్సిఎం న్యాయమూర్తి కే సందీప్ కుమార్**



**ఇచ్చోడ, ఏప్రిల్ 17, (ప్రజా జ్యోతి)** డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రాణ నష్టం సంభవిస్తుందని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ బండారి రాజు తెలిపారు.శుక్రవారం బోథ్ జె ఎఫ్ సి ఎం న్యాయ మూర్తి కే సందీప్ కుమార్ ఐ దుగురు డ్రంక్ అండ్ డ్రైవ్ చే సిన వారికి ఒకరోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించారు. సంతోష్, శ్రీకాంత్, అనిల్, రమేష్, రాములులకు ఈ శిక్ష విధించినట్లు ఆయన అన్నారు. ప్రమాదాలకు కారణమవు తూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహ రించనున్నట్లు తెలిపారు. అదే విధంగా 9 మందికి జరిమానా లతో పాటుగా బోథ్ కోర్ట్ లో ఒకరోజు సోషల్ సర్వీస్ చే యాలని తీర్పునిచ్చారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన 16 మంది కి జరిమానా విధించారు.

## వాయిపేట్ మహంకాళిని ద ర్శించుకున్న డిసిసి ఉపాధ్య క్షుడు మాదవ్ పటేల్



**సిరికొండ, ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి)**సిరికొండ మండలం వాయి పె ట్ గ్రామంలో ఉన్న మహం కాళి దేవాలయం ను సందర్శించి డిసిసి ఉపాధ్యక్షుడు మాధవ్ పటేల్ మహాకాళి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం పూజారి శంభు మహారాజ్ వద్దకు వెళ్లి మహం కాళి ఆలయంలో ప్రత్యేక పూ జలు చేసి దైవ దర్శనం చేసుకుని శంభు మహా రాజ్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన వెంట డిసిసి కా ర్యదర్శి షేక్ ఇమామ్, రాజేందర్ పటేల్, వాయిపెట్ స్థానిక సర్పంచ్ చిక్రం.రాము, ఏఎంసీ డైరెక్టర్ దుర్వ ఆనంద్ రావు, బారిక్ రావు, ఎం డిజాకీర్, తదితరులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం తెలంగాణలో చేస్తున్న అభివృద్ధి, ప్రవే శపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజల్లో ఎలా స్పందన ఉందని అడిగి తెలుసుకున్నారు. డిసిసి వైస్ ప్రెసిడెంట్ మా ధవ్ పటేల్, డిసిసి కార్యదర్శి షేక్ ఇమామ్, శంభు మహా రాజ్ మాట్లాడుతూ ప్రజల్లో మంచి స్పందనతో పాటు అభి వృద్ధి కార్యక్రమాలు కూడా ప్రజా పాలన ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు పేదవారికి ఎంతో మేలు కలిగిస్తుందని, ఇలాంటి అభివృద్ధితో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు వెళితే రాబోయే ఇంకా 10 సంవత్సరాలు పరి పాలన కాంగ్రెస్ పార్టీ అధికారంలో తప్పకుండా ఉంటుందని వారు స్పష్టంగా చెప్పారు.

## లక్ష్మణ చాందలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో మార్కెట్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శు క్రవారం రోజుల నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సోంభీమ్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు మొక్కజొన్న పంటను రైతులు దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని అన్నారు.మొక్కజొన్న పంటకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మద్దతు ధర రైతులు పొందాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఆత్మ కమిటీ అధ్యక్షులు రామ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటెల శ్రీనివాస్, లక్ష్మణ చాంద సర్పంచ్ ఓస కవిత రాజు, మాజీ డిసిసిబి ఉపాధ్యక్షులు రఘునందన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకరి సురేష్,ఆత్మ కమిటీ డైరెక్టర్ సమ్మెట రవి, మండల నాయకులు మాజీ ఎంపీపీ కొండ్ర నరేష్ రెడ్డి, అబ్బడిబి, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాసరలో మొక్కజొన్న పంట దగ్ధం



**బాసర ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా బాసర చేతికొచ్చిన మొక్కజొన్న పంట కళ్ళముందే దగ్ధం అయిన ఘటన బాసర మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఇంటికి వెళ్లి తిని వచ్చేలోపు కాలి బూడిద అయిందని బాధిత రైతు వాపోయాడు. బాసరలోని రవీంద్రపూర్ కాలనీ కి చెందిన గోసుల రాజు అనే కౌలు రైతు రెండు ఎకరాలలో మొక్కజొన్న పంట వేసాడు. కాలి బూడిద అవడం తో కన్నీరు మున్నీరయ్యాడు. దీంతో బాసర పోలీసులను ఆశ్రయించాడు. తోటి రైతులు స్పందించి బకెట్ల ద్వారా నీళ్లు పోసినా లాభం లేక పోయింది. తనను ఆదుకోవాలని పంటకు నిప్పు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరాడు..

## కలెక్టరేట్లో టి.జి. ఇ.జె.ఎ. సి ఆధ్వర్యంలో నిరసన




**అదిలాబాద్ టౌన్, ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ ఉద్యోగ గెజిటెడ్, అధికారుల, ఉపాధ్యాయ,కార్మిక మరియు పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ( టి.జి.ఇ.జె.ఎ.సి ) ఆధ్వర్యంలో దీర్ఘకాలంలో పెండింగ్లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అదిలాబాద్ కలెక్టరేట్ ఆవరణలో నిరసన తెలిపారు. వారు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని 15.25 లక్షల ఉద్యోగుల యొక్క 206 సంఘాలకు సంబంధించి తెలంగాణ ఉద్యోగుల, గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లు యొక్క రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశంలో తీసుకున్న తీర్మానాల నిర్ణయం మేరకు దశలవారీగా 33 జిల్లాలలో హైదరాబాద్లో సెక్రటేరియట్ లో యావత్ తెలంగాణ మండలాలలో, జిల్లా కలెక్టర్ కార్యాలయల లో దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పిఆర్సి ఏర్పాటు చేసి దాదాపు 30 నెలలు పూర్తి అయిన నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు 51% ఫిట్మెంట్, తెలంగాణలో రెండు పి ఆర్ సి లు అమలు చేయాలని, ప్రభుత్వం పెండింగ్ బిల్లులు 700 కోట్లు విడుదల చేసినప్పటికీ రాష్ట్రంలో నెలకు సగటున 600 ఉద్యోగులు బకాయిలు భారీగా పెరిగిపోతున్నా యని పెండింగ్లో ఉన్న 13,000 కోట్లను వెంటనే విడుదల చేసి పెన్షనర్లకు ఇవ్వాలని, ఉద్యోగుల ఆరోగ్య కార్డుల పై మంత్రివర్గ ఉప కమిటీ కొత్త నిర్ణయం తీసుకున్నప్పటికీ దీన్ని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తూ అడ్వోకే కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టి జి ఓ ఎస్ యూనియన్ అధ్య క్షులు కే. శివకుమార్, టీ.ఎన్.జి ఓ.ఎస్ జిల్లా కార్యదర్శి ఏ నవీన్ కుమార్, పి.ఆర్.టి. యు జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ కుమార్, జిల్లా కార్యదర్శి నరసింహస్వామి, టి ఆర్ టి ఎఫ్ అధ్యక్షులు చిలక సతీష్ , జిల్లా కార్యదర్శి కె చంద్రశేఖర్ టీ.ఎస్ యు.టి.ఫ్ అధ్యక్షులు ఏ కిష్టన్న, వివిధ ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాద సందర్భంలో ప్రాణాలు కాపాడడంలో సిపిఆర్ కీలక భూమిక పోషిస్తుంది

**దయల్ 100, బ్లూ కోర్ట్, సిబ్బందికి సిపిఆర్, ఫస్ట్ ఎయిడ్ పై శిక్షణ**

**ప్రమాదాలలో రక్షించిన వారికి కేంద్ర ప్రభుత్వం అవార్డు “రహ వీర్” తో గుర్తింపు నగదు రివార్డు**

**ప్రమాదంలో గాయపడిన వారిని దగ్గరలో ఉన్న హాస్పిటల్‌కి చేర్చిన ఒక లక్ష యాభై వేల వరకు నగదు రహిత చికిత్స**

**సిపిఆర్,ఫస్ట్ ఎయిడ్ శిక్షణలో స్వయంగా పాల్గొన్న జిల్లా ఎస్పి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 17, (ప్రజా జ్యోతి)** “అరైవ్ అలైవ్” వారోత్సవాలలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో శుక్రవారం స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధ్యక్షతన రిమ్స్ ఆసుపత్రి నిష్ణాతులైన అనస్తీషియా వైద్యులచే దయల్ 100, బ్లూ కోర్ట్, స్పెషల్ పార్టీ, ఏ ఆర్ సిబ్బందికి సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ప్రమాద సందర్భంలో ప్రాణాలు కాపాడడం లో సిపిఆర్ కీలక భూమిక పోషిస్తుందని, గోల్డెన్ అవర్‌లోపు బాధితుడికి తక్షణ వైద్య సహాయం అందిస్తే ప్రాణాలను రక్షించే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. సిపిఆర్ చేయడానికి ముందు బాధితుడు స్పృహలో ఉన్నాడో లేదో నిర్ధారించుకోవాలని, గుండె స్పందన ఆగిపోయిన సందర్భంలో మాత్రమే సిపి ఆర్ నిర్వహించాలని సూచించారు. రోడ్డుపై జరిగిన ప్రమాదాలను గమనించిన వెంటనే స్పందించి బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ప్రమాదాల్లో గాయపడిన వారిని ఆసుపత్రికి చేర్చిన వారికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న “రహా-వీర్” పథకం ద్వారా నగదు బహుమతి లభిస్తుందని, అలాగే ప్రమాద బాధితులకు సమీప ఆసుపత్రిలో ?1.5 లక్షల వరకు క్యాష్‌లెస్ చికిత్స అందుబాటులో ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి చేయడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని సిపిఆర్, ఫస్ట్ ఎయిడ్ శిక్షణలో పాల్గొన్నారు. అధికారులు, సిబ్బందికి ప్రతి ఒక్కరికి శిక్షణను అందించి ప్రాణాపాయ సమయంలో రక్షించేలా సంసిద్ధం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు, ఆర్ ఐ లు, రిజర్వ్ సిబ్బంది రిమ్స్ వైద్యులు అనస్థీషియా డాశ్యామ్ సుందర్, డా గంగాధర్, డా వివేక్, 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తోటల వేలంపాట ద్వారా రికార్డు స్థాయిలో ఆదాయం

**ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**



**ఉట్నూర్, ఏప్రిల్ 17, (ప్రజా జ్యోతి)**ఉట్నూర్ ఐటిడిఏ పరిధిలోని ఉద్యాన నర్సరీలలోని మామిడి, సపోటా పండ్ల తోటలకు జరిగిన బహిరంగ వేలంపాట లో ఎన్నడూ లేని విధంగా రికార్డు ధర వచ్చింది అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ఐఏఎస్ తెలిపారు. ఉట్నూర్ ఉద్యాన నర్సరీలోని పండ్ల తోటను దుర్వ మహేష్ అనే వ్యక్తి (మూడు సంవత్సరాలకు గాను) 19 లక్షల రూపాయలకు, జంబుగా నర్సరీలోని పండ్ల తోటలను (మూడు సంవత్సరాలకు గాను) కదారి శ్రీనివాస్ అనే వ్యక్తి 8 లక్షల రూపాయలకు దక్కించుకున్నారు. అలాగే ఆసిఫాబాద్ తోటను 2 లక్షల రూపాయలకు అమీర్ ఖాన్ అనే వ్యక్తి దక్కించు కోగా, బెల్లంపల్లి తోటనుదుర్గం కాంతారావు అనే వ్యక్తి (మూడు సంవత్సరాలకు గాను) రూ. 7.6 0 లక్షలకు దక్కించుకున్నట్లు ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఉట్నూర్, ఆసిఫాబాద్, గోదావరి ఖని, మంచిర్యాల, బెల్లంపల్లి, మందమర్రి, జైనూర్, కాగజ్ నగర్, ఆదిలాబాద్ ప్రాంతాల నుండి 23 మంది వ్యాపారస్తులు పాల్గొన్నారు.ఐటీడీఏ చరిత్ర లో ఇంత ఆదాయం బహిరంగ వేలంలో మొదటి సారి వచ్చిందని, ఈ సంవత్సరం మంచి పంట వచ్చిందని, దీని వెనక రెండు, మూడు సంవత్సరాలుగా ఐటీడీఏ ఉద్యాన విభాగ సిబ్బంది కృషి ఉన్నదని స్పష్టం చేశారు. సరైన సమయం లో ఎరువులు, నీళ్లు అందించటం తో పాటు, అవసరమైన సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ మేరకు తోటను దక్కించుకున్న వ్యక్తులకు ప్రాజెక్ట్ అధికారి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ వేలంపాటలో వేలం పాట కమిటీ సభ్యులు గిరిజన సంక్షేమ అధికారి (డిటిడివో) జాదవ్ అంబాజీ, పరిపాలన అధికారి (ఏవో) దామోదర్ స్వామి, ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి (పిహెచ్ ఓ)డి. నర్సయ్య, ఉద్యాన అధికారి గుడిమల్ల సందీప్ కుమార్, ఉద్యాన విభాగ సిబ్బంది జయరాజు, అర్పిత, రాజేంద్ర ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

**సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**



**ఉట్నూర్,ఏప్రిల్ 17,( ప్రజా జ్యోతి)**విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరిగిందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 16 పాఠశాలలను విద్య ప్లస్ పాఠశాలలుగా మార్చి ఎంపికైన విద్యార్థులకు ప్రవేశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయడం, నిష్ణాతులైన ఉపాధ్యాయులను ఎంపిక చేసి తగు శిక్షణ అందించి పాఠశాలలకు కేటాయించడం అధునాతన సైన్స్ ల్యాబ్ స్థాపించి కంప్యూటర్ ఆధారిత విద్యను చేరువ చేయడం, ఎ. ఐ. టూల్స్ ద్వారా విద్యార్థులు స్వయంగా అభ్యసించే విధంగా తీర్చి దిద్దరించే జరుగుతుందని తెలిపారు. విద్యతో పాటు క్రీడలు, గ్రంథాలయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటూ రీడింగ్ పై ప్రత్యేక కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలలో అన్ని వసతులు కల్పించి సర్వతో ముఖాభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ అమలు చేయడం, ప్రత్యేక బోధన సామాగ్రి అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల పాఠశాలలలో ప్రతి డివిజన్ కు 2 పాఠశాలల చొప్పున ఎంపిక చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి విద్యా సంవత్సరం నుండి విద్యా ప్లస్ ప్రత్యేక కార్యక్రమంఅమలు ద్వారా ప్రతి గిరిజన విద్యార్థి రాబోయే 15 సంవత్సరాల కాలంతో పోటీపడే విధంగా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని 130 పాఠశాలలో ప్రవేశ పరీక్షలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, విద్యార్థులకు మొదటిసారి ఓఎంఆర్ జవాబు అందించి పోటీ పరీక్షల విధానం పై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ సి ఎం ఓ జగన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ఈవో కార్యాలయం ఎదుట ఉద్యోగుల నిరసన



**ఉట్నూర్, ఏప్రిల్ 17, (ప్రజా జ్యోతి)** స్టేట్ టిజి జెఎసి కార్యవర్గ నిర్ణయం మేరకు శుక్రవారం లంచ్ అవర్ లో ప్రభుత్వ ఉద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగ మిత్రులందరూ నిరసనను తెలియజేయడానికి నల్ల బ్యాడ్జిలు ధరించి ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఐటిడిఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి కార్యాలయం వద్ద నిర్వహించారు. పిఆర్ సి అమలు 2 జూన్ 2026 లోపు పూర్తి చేయాలని, పెండింగ్ బిల్లులు, బకాయి ఉన్న అన్ని చెల్లింపులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, ఉద్యోగులకు పని చేసే హెల్త్ కార్డులు అందించాలని, పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని, వారి ఐక్యతను ప్రదర్శిస్తూ, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించేలా నిరసన తెలిపారు.

# రెండున్నర ఏళ్లలో ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ పూర్తి చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం రక్షణ శా ఖకు చెందిన 360 ఎకరాలు స్థ లం అందుబాటులో ఉందని మరో 450 ఎకరాల కోసం రా ష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన లు పంపడం జరిగిందని, రా ష్ట్ర ప్రభుత్వం ఆ భూమిని సేక రించి కేంద్ర ప్రభుత్వానికి అప్ప గించినట్లయితే వచ్చే జూన్ మాసంలో శిలాఫలకం వేసే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉందని ఆయన చెప్పారు. ఆ దిలాబాద్‌లో ప్రతి పాదిత ఎ యిర్‌పోర్ట్ నిర్మాణం పై సాధ్య త అధ్యయనం కోసం రక్షణ శాఖ అధికారులు, పౌర విమా నయాన మంత్రిత్వ శాఖ అధి కారులు, ఎయిర్ పోర్ట్స్ అ థారిటీ ఆఫ్ ఇండియా (ఏఏ ఐ) అధికారులు, రాష్ట్ర ప్రభు త్వ అధికారులు శుక్రవారం సంయుక్తంగా ఫీల్డ్ విజిట్ ని ర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ నిర్మాణ సాధ్య తపై రక్షణ శాఖ, ఎఎఐ, రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త భాగస్వా మ్యంతో అధ్యాయనం చేయ డానికి కేంద్ర మంత్రిత్వ శాఖ లు ఈ ఫీల్డ్ విజిట్ ను ఏర్పా టు చేయడం ఆనందకరమని తెలిపారు. ఎయిర్పోర్ట్ నిర్మా ణానికి ప్రభుత్వం ఆశిస్తున్న 11 వందల ఎకరాలు అందు కు సిద్ధంగా ఉన్నప్పటికీ ఎయి ర్‌పోర్ట్స్ నిర్మాణానికి మరో వె య్యి ఎకరాలు అవసరం ఉం దని కేంద్ర ప్రభుత్వం రక్షణ శాఖ అధికారులు అడుగుతు న్నారని అందుకు రాష్ట్ర ప్రభు త్వంతో చర్చించి ఏర్పాట్లు చే సే యోచనలో ఉన్నట్లు పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరో వెయ్యి ఎకరాలు సేకరించి ఇ చ్చినట్లయితే ఎయిర్ ఫోర్స్ కూడా ఏర్పాటు అయ్యే అవ కాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఎయిర్పోర్ట్, ఎ యిర్ఫోర్స్ అదిలాబాదు లో ఏర్పాటు అయినట్లయితే అ దిలాబాద్ అన్ని రంగాలలో అ భివృద్ధి చెందే అవకాశం ఉం దని అంతేకాకుండా ఇండ స్ట్రియల్ పార్క్ ఏర్పాటు యో చనలో కూడా కేంద్ర ప్రభుత్వం ఉందని, అందుకు ఏరియల్ సర్వే కూడా అయినట్లు ఆయ న పేర్కొన్నారు. ఎయిర్ పోర్ట్ స్థలం పక్కనే ఉన్న సిసి ఐ స్థ లాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం ఏయిర్ పోర్టు స్థలంలో విలీనం చేసేందుకు ఆలోచిస్తుందని పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమా న్ని ఏర్పాటు చేసిన భారత ప్ర భుత్వం, సంబంధిత కేంద్ర మంత్రులు, తెలంగాణ ము ఖ్య మంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞ తలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఢిల్లీలో జరిగే త దుప రి మూడు శాఖల సమా వేశం లో ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ ప్రాజెక్ట్ పై మరింత స్పష్టత వ స్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో అధికారులు నా య కులు పాల్గొన్నారు.

**సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ నా యకులు**

ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ కు సంబంధించి ల్యాండ్ సర్వే లొ డిఫెన్స్ ఎయిర్ ఫోర్స్ అథా రి టీ ఆఫ్ ఇండియాకు సంబం ధించిన ఉన్నత అధికారులతో కలిసి ల్యాండ్ సర్వే లొ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కూ డా పాల్గొన్నారు. ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ తో పాటు మాజీ డీసీ సీ అధ్యక్షులు సాజిత్ ఖాన్, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రట రీ సుజాత, రాష్ట్ర కిసాన్ కాం గ్రెస్ జనరల్ సెక్రటరీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నా యకులు దౌలత్ రావు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తరాది, దక్షిణాది భేదాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదు

ఉత్తరాది, దక్షిణాది భేదాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి సభ్యులు వ్యతిరేకించారని ఆరోపించారు. మహిళలకు రిజర్వేషన్ కల్పించేందుకు విపక్ష కూటమి వ్యతిరేకమని విమర్శించారు. నారీమణులకు మేలు చేసే బిల్లులను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రతిపక్ష పార్టీలను ప్రశ్నించారు. మహిళా సాధికారత దిశగా చేసే పనులకు ఎందుకు మద్దతివ్వడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లను అమలుచేసేలా ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో తీవ్ర వ్యత్యాసం ఉందన్నారు. ఒక ఎంపీ లక్షల మంది ప్రజల సమస్యలను ఎలా వినగలరని అన్నారు. ఎస్సీ, ఎస్టీ సీట్ల పెంపుదలను కూడా విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లుపై జరిగిన చర్చకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమాధానమిచ్చారు.

## డీలిమిటేషన్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి

డీలిమిటేషన్ బిల్లును విపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ సీట్ల సంఖ్యను మార్చకుండా, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లును ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నాయి. అలాగే నియోజకవర్గాలను పునర్విభజన బిల్లు కుట్రతో నిండి ఉందని ఆరోపిస్తున్నాయి. దేశంలోని చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లను వేగంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో గురువారం ప్రవేశపెట్టిన మూడు కీలక బిల్లులపై శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఓటింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో విపక్షాలు స్పందించాయి.

**ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేయాలనుకుంటున్నారు కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్**

ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల (543) సంఖ్యను మార్చకుండానే, 2023లో తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి, రాజ్యాంగ (131వ సవరణ) బిల్లును ఉపసంహరించుకోవాలని అన్నారు. అలా చేస్తే మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలుకు ప్రతిపక్షాలు మద్దతు ఇస్తాయని తెలిపారు. మహిళలకు రిజర్వేషన్ల పేరిట మోదీ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేయాలనుకుంటుందని, దాన్ని తాము అనుమతించబోమన్నారు. "2023 నాటి మహిళా రిజర్వేషన్ల చట్టం నోటిఫికేషన్ నిన్న (గురువారం) రాత్రి వెలువడింది. మోదీ సర్కార్ మహిళా సాధికారత గురించి మాట్లాడుతోంది. ప్రధాని మోదీ నాటకాన్ని మేము చూశాము. 2023 నాటి చట్టాన్ని గురువారం రాత్రి నోటిఫై చేశారు. వారికి నిజాయితీ ఉంటే చట్టం అమలులో ఈ జాప్యం ఎందుకు?. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్రమే జాప్యం చేసింది" అని పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు.

**రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలని కుట్ర : తేజస్వీ యాదవ్**

మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లుతో పాటు నియోజకవర్గాల పునర్విభజన బిల్లును చాలా చాకచక్యంగా మోదీ సర్కార్ తీసుకొచ్చిందని ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలని చూస్తోందని అన్నారు. అంతేకాకుండా బీజేపీ, ఆర్ఎస్ఎస్ తమ అజెండాను అమలు చేయాలని చూస్తున్నాయని విమర్శించారు. "మహిళా రిజర్వేషన్ల బిల్లులో నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని చాలా తెలివిగా చేర్చారు. ఈ రెండూ పూర్తిగా వేర్వేరు అంశాలు. మహిళా రిజర్వేషన్ బిల్లు గతంలోనే ఆమోదం పొందింది. ఆ సమయంలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, అలాగే ఓబీసీ మహిళలకు కూడా రిజర్వేషన్ ఇవ్వాలని మేము డిమాండ్ చేశాం. కానీ అది జరగలేదు. మహిళా రిజర్వేషన్ అంశాన్ని కేవలం ప్రచార ఆర్భాటం కోసమే మోదీ ప్రభుత్వం ముందుకు తీసుకువస్తోంది. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలని చూస్తోంది. అందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతోంది. ఆర్ఎస్ఎస్, బీజేపీ తమ అజెండాను అమలు చేయాలని చూస్తున్నాయి. అందుకు మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం." అని ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ తెలిపారు. లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని, అధికారాన్ని తగ్గించేందుకు డీలిమిటేషన్ బిల్లు 2026ను తీసుకొచ్చారని, ఇందులో భారీ కుట్ర ఉందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపించారు. ఈ డీలిమిటేషన్ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లు ప్రస్తుత రూపంలో పూర్తి మోసం తప్ప మరేమీ లేదన్నారు.

## సప్లయి చైన్ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై వర్క్ షాప్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 17 ,( ప్రజాజ్యోతి ).** అగ్రికల్చర్ సెక్టార్ సప్లయి చైన్ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పై శుక్రవారం కలెక్టరేట్లో వర్క్ షాప్ నిర్వహించారు.ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్, లేబర్ డిపార్ట్మెంట్ తెలంగాణ సంయుక్తంగా ఎలిమినేషన్ ఆఫ్ చైల్డ్ లేబర్ ఇన్ అగ్రికల్చర్ సప్లయి చైన్, చైల్డ్ లేబర్ ప్లాట్ఫారం (సిఎల్ పి) కింద రాష్ట్రంలో ఎంపికైన నాలుగు జిల్లాలలో ఒకటైన నిర్మల్ జిల్లాలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు అధికారులు మాట్లాడుతూ, జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను పూర్తిస్థాయిలో నిర్మూలనకు చేపట్ట వలసిన చర్యలపై చర్చించారు. వివిధ శాఖల మధ్య సమన్వయం తో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ చైల్డ్ లేబర్ ప్లాట్ఫామ్ రంజిత్ ప్రకాష్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రాజేశ్వరమ్మ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ముత్యంరెడ్డి, కార్మిక శాఖ అధికారి రాజలింగు, ఇతర అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంలో కదలిక చిగురిస్తున్న ఆర్టిజన్‌ల ఆశలు

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి)**

సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ శాఖ ఆర్టిజన్ లుగత పది రోజులుగా చేస్తున్న సమ్మె కు ప్రభుత్వంలో కదలిక వ చ్చింది. చర్చల ద్వారా సమ స్యలు పరిష్కరిస్తామని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హామీ ఇవ్వడంతో విద్యుత్ ఆర్టిజన్లు సమ్మె విరమిస్తున్న ట్లు ప్రకటించారు. దీంతో వి ద్యుత్ శాఖ ఆర్టిజన్ లలో ఆశ లు చిగురుస్తున్నాయి. ప్రజా భవన్ లో శుక్రవారం విద్యుత్ శాఖ ఆర్టిజన్ల జేఏసీ నాయకు లు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లుని కలిసి త మ సమస్యలను వివరించా రు. సమస్యల పరిష్కారానికి చర్చల ద్వారానే ముందుకు వెళ్లాలని, ట్రాన్స్కో సిఎండితో వెంటనే సమావేశమై అంశాల పై చర్చించాలని ఉప ముఖ్య మంత్రి బట్టి ఆదేశించారు.

ఈ సందర్భంగా ఆర్టిజన్ల జేఏ సీ చైర్మన్ సతీష్ రెడ్డి మాట్లా డుతూ, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ట్రాన్స్కో సి ఎండితో చర్చలు జరగనున్న నేపథ్యంలో వెంటనే సమ్మె విర మిస్తున్నట్లు ప్రకటించారు.

తమ సమస్యలపై సానుకూ లంగా స్పందించి, ఉన్నతాధి కారులతో చర్చలకు అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్కమల్లు మాట్లాడుతూ, ఉ ద్యోగులు ప్రజలను మెప్పించే విధంగా పనిచేయాలని సూ చించారు. వేసవిలో విద్యుత్ డిమాండ్ అత్యధికంగా ఉన్న ఈ సమయంలో అకస్మాత్తుగా సమ్మెకు వెళ్లడం సరికాదని పేర్కొన్నారు. సమస్యలన్నీ చ ర్చల ద్వారానే పరిష్కారం అ వుతాయని, ప్రజా ప్రభుత్వం మానవీయ కోణంలో ఉద్యో గుల సమస్యలను పరిశీ లి స్తుందని తెలిపారు.విద్యుత్ శాఖ ఉద్యోగ సంఘాల నాయ కులు ఎప్పుడు వచ్చినా ప్రభు త్వం చర్చలకు సిద్ధంగా ఉం టుందని, ఆర్థిక భారం లేకుం డా పరిష్కరించగలిగే అంశాల పై ట్రాన్స్కో సిఎండి కృష్ణ భా స్కర్ తో చర్చలు జరిపి సమ స్యల పరిష్కారానికి కృషి చే స్తామని ఉప ముఖ్య మంత్రి హామీ ఇచ్చారు.ఈ సమావే శంలో ఎమ్మెల్సీ అద్దం కి ద యాకర్, ఆర్టిజన్ల జేఏసీ నా యకులు పాల్గొన్నారు.